
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త


## 'వార్త'కు స్పందన చేతి వాటం చూపిన సిబ్బందిని జిల్లా కార్యాలయంలో రిపోర్టు

**కలిగిరి, అక్టోబర్05, ప్రభాతవార్త;** కలిగిరి వ్యవసాయ మార్కెట్ చెక్‌పోష్టువద్ద చేతివాటం చూపిన సిబ్బందికి జిల్లా అధికారులనుండి వెటు పడింది. కలిగిరిలోపనిచేస్తున్న సిబ్బందిని వెంటనే జిల్లా కార్యాలయానికి రావలిసిందిగా సమాచం రావడంతో సంభందిత వ్యక్తిపై జిల్లా అధికారులు చర్యలు తీపుకున్నటు సంభందిత అధికారులు తెలియ జేశారు. గత నెల30వ తేదీన 'వార్త'లో చేయి తడిపితే దొంగసరుకైనా రైట్‌రైట్ అనే శీర్షిక రావడంతో సంభందిత సిబ్బందిపై జిల్లా అధికారులు చర్యలు తీసుకున్నట్లు సదరు అధికారులు తెలిపారు.

## కేంద్రమంత్రితో ఎంపి వేమిరెడ్డి మర్యాదపూర్వక భేటీ



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త** కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మతో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఎంపి ఆహ్వానం మేరకు శనివారం సాయంత్రం నెల్లూరులోని విపిఆర్ నివాసానికి వచ్చిన కేంద్రమంత్రికి ఎంపి వేమిరెడ్డి ఆత్మీయ స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఏర్పాటు చేసిన అతిథ్యం స్వీకరించారు. ఈ సందర్భంగా వారిరువులు వివిధ అంశాలపై చర్చించారు. జిల్లాలో పారిశ్రామికంగా తీసుకోవాల్సిన చర్యలు ఎంపి వేమిరెడ్డి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. భేటీలో మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణ రెడ్డి, బిజేపి పార్టీ ప్రతినిధులు సురేష్ రెడ్డి, వంశీదర్ రెడ్డి, వంశీథర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర విద్యుత్



**నెల్లూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త-వైద్యం** నగర నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్ బోడిగాడితోటలో రూ.3.60 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన విద్యుత్ ఉప కేంద్రాన్ని ఆ శాఖ అధికారులు, టీడీపీ శ్రేణులతో కలిసి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాణ్యమైన విద్యుత్ ఎల్లవేళలా ప్రజలకు అందజేస్తామన్న హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నూతన విద్యుత్ సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా నెల్లూరు 5వ డివిజన్ బోడిగాడితోటలో రూ.3.60 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించామన్నారు. ఈ సబ్ స్టేషన్ ఏర్పాటు ద్వారా పరిసర ప్రాంతాల్లోని సుమారు ఆరు వేల నివాసాలకు, వివిధ సముదాయాలకు నాణ్యమైన విద్యుత్‌ను అంతరాయం లేకుండా సరఫరా చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆ శాఖ అధికారులకు మంత్రి నారాయణ సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యా సంస్థల జీఎం విజయభాస్కర్‌రెడ్డి, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్, టౌన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శ్రీధ్, విద్యుత్ శాఖ అధికారులు పరంధామయ్య, సునీల్, విజయ కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రితో కలిసి డైరీ ఆవిష్కరించిన కోవూరు ఎమ్మెల్యే



**కోవూరు,అక్టోబర్5 ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానం బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు తిరుమల డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొని దేవదేవుని ఆశీస్సులతో పాటు ముఖ్యమంత్రి దీవెనలు కూడా ఈ సందర్భంగా ఆమె పొందారు. ఈ సందర్భంగా 2025కు సంబంధించి టీటీడీ క్యాలెండర్ , డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ ఈవో శ్యామల రావు, తదితరులు ఉన్నారు.

## రామరాజుని సన్మానించిన బీద రవిచంద్ర



**నెల్లూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త-వైద్యం** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక కార్పొరేషన్(ఏపీఐఐసీ) ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఉండి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మంతెన రామరాజుని శనివారం మంగళగిరి లోని ఏపీఐఐసీ కార్యాలయం నందు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర ఆయనను కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## లోక్ అధాలత్ కేసుల పరిష్కారంలో జిల్లాకు ప్రథమ స్థానం



**నెల్లూరు క్రైం, అక్టోబర్ 5, ప్రభాతవార్త** జాతీయ లోక్ అథాలత్ ద్వారా కేసుల పరిష్కారంలో రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానం సంపాదించింది. మొదటి స్థానం సాధించడంతో రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమల రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న జిల్లా ఎస్‌పి జి. కృష్ణకాంత్ ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ నెల 14న జరిగిన జాతీయ లోక్ అధాలత్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి, ఎక్కువ కేసులలో ఇరు పక్షాలకు సత్వర, శాశ్వత పరిష్కారం పొందేలా అవగాహన కల్పించడంలో జిల్లా ఎస్పి నేతృత్వంలో పోలీస్ సిబ్బంది మంచి ప్రతిభ కనబరిచారు. జిల్లా వ్యాప్తంగా 1012 కేసులు పరిష్కరించి, న్యాయ శాఖపై కేసులు భారం తగ్గించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఎక్కువ కేసులను రాజీ అయ్యేలా చేసి మొదటి స్థానం పొందగలిగారు. జిల్లాలోని పోలీస్ అధికారులకు సమీక్షలు, సమావేశాలతో పాటు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, జిల్లా ఎస్‌పి మార్గనిర్దేశం చేయడం ద్వారా రాష్ట్రంలోనే ముందు వరుసలో జిల్లాను తీసుకురావడంలో ఎస్పి కృతకృత్యులయ్యారు. సమిష్టి కృషితోనే సాధ్యమైందని, నెల్లూరు పోలీస్ అధికారులను సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పి అభినందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి సేవలు ప్రజలకు అందించి, ఇంకా బాగా విధులు నిర్వహించాలని పోలీసుల గౌరవాన్ని పెంచాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రశంసాపత్రం అందుకునే జిల్లా ఎస్పి కృష్ణకాంత్, రూరల్ డిఎస్‌పి జి. శ్రీనివాసరావు, డిసిఆర్‌బి ఎస్ఐ విజయ్ కుమార్, నవాబ్ పేట హెడ్ కానిస్టేబుల్ నాగయ్య పాల్గొన్నారు.

## నూతన డిఆర్‌డిఏ పిడిగా నాగరాజుకుమారి బాధ్యతలు స్వీకరణ



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 5, ప్రభాతవార్త** జిల్లా డిఆర్‌డిఏ ప్రాజెక్టు అధికారిగా నియమితులైన నాగరాజుకుమారి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి అధికారుల బదిలీలో భాగంగా జిల్లా డిఆర్‌డిఏ పిడిగా పనిచేస్తున్న సాంబశివారెడ్డి బదిలీ అయిన విషయం విధితమే. గుంటూరులో డ్వామా ఏపివోగా పనిచేస్తున్న నాగరాజుకుమారి నెల్లూరు జిల్లా డిఆర్‌డిఏ పిడిగా నియమితులు కావడం జరిగింది. శనివారం డిఆర్‌డిఏ కార్యాలయంలోని తమ చాంబర్‌లో నాగరాజుకుమారి బాధ్యతలు స్వీకరించారు. ఏపిడి రాజు మస్తాన్, తదితరులు కార్యాలయ సిబ్బంది ప్రాజెక్టు డైరెక్టర్‌కి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు.

## దామచర్ల సత్యకు శుభాకాంక్షలు తెలిపిన ఇంటూరి రాజేష్



**కందుకూరు, అక్టోబర్ 5, ప్రభాత వార్త** మంగళగిరిలో ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు కార్పొరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దామచర్ల సత్యని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టీడీపీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్.

## నూకసానిని కలిసిన సురేష్, సుధాకర్ యాదవ్



**లింగసముద్రం, అక్టోబర్ 5, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం ఛైర్మన్‌గా నేడు ప్రమాణ స్వీకారం సందర్భంగా ఇవాళ విజయవాడలోనే డాక్టర్ నూకసాని బాలాజీ క్యాంప్ ఆఫీస్‌లో బాలాజీ అన్నకి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లింగసముద్రం తెలుగుదేశం పార్టీ మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బోడి సురేష్ వెంగళాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు చిట్టిబోయిన సుధాకర్‌యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జ్ఞాపకశక్తి వృద్ధికి చేపలు తప్పనిసరి

## ఆహారపు అలవాట్లలో సముద్ర ఉత్పత్తుల వినియోగాన్ని పెంచాలి



**నెల్లూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త-వైద్యం** దైనందిన జీవిత ఆహారపు అలవాట్లతో మత్స్యసంపద వినియోగాన్ని గణనీయంగా పెంచాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. శనివారం నెల్లూరు వీఆర్‌సీ గ్రౌండ్స్‌లో జాతీయ మత్స్య అభివృద్ధి సంస్థ, మత్స్యకార సంక్షేమ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడో రాష్ట్ర ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ ప్రారంభించారు. తొలుత పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తిన కార్తీక్, మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు పోలయ్య వెంటరాగా మత్స్య నారాయణస్వామి చిత్రపటానికి పూలమాలతో గౌరవించిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వివిధ మత్స్యకార ఉత్పత్తుల స్టాల్స్‌ను పరిశీలించి వారితో ఆప్యాయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా విలేకర్లతో ఆయన మాట్లాడుతూ అనేక వ్యాధులకు విరుగుడుగా ఆహారపు అలవాట్లలో చేపలు, రొయ్యల తదితర సముద్ర ఉత్పత్తులను ఉపయోగించాలని వైద్యులు సైతం సలహాలిస్తున్నారన్నారు. ముఖ్యంగా అల్జీమర్స్, పార్కిన్ సైన్స్ వంటి దీర్ఘకాల వ్యాధుల భారిన పడకుండా ఉండాలంటే తప్పనిసరిగా చేపలు తినాలన్నారు. జ్ఞాపకశక్తి పెంపొందేందుకు ఆహారంలో చేపలు తప్పనిసరన్నారు. అందుకోసమే మత్స్య సంపద వినియోగాన్ని పెంచుటకు ఇటువంటి ఫుడ్ ఫెస్టివల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని తీసుకువచ్చి, కోట్లాది రూపాయల నిధులను కేటాయించి మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్నామన్నారు. అలాగే ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంలో కూడా మత్స్యకారులను చేర్చడం జరిగిందన్నారు. అదే విధంగా సముద్ర తీర ప్రాంతంలో తమిళనాడుకు చెందిన కడలూరు మత్స్యకారులు మరబోట్లు వినియోగించి మత్స్య సంపదను దోచుకుంటూ స్థానికంగా ఉన్నటువంటి మత్స్యకారులకు నష్టం చేకూరుస్తున్నారని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తన దృష్టికి తెచ్చారని, ఈవిషయాన్ని కేంద్రంలోని సంబంధిత శాఖల మంత్రుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జాయింట్ డైరక్టర్ నాగేశ్వరరావు, శాసనమండలి మాజీ సభ్యులు వాకాటి నారాయణరెడ్డి, సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, పుట్టేటి సురేందర్‌రెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, శీపారెడ్డి వంశీదర్‌రెడ్డి, మిడతల రమేష్, యర్రబోలు రాజేష్, గడ్డం విజయ్ కుమార్, చిలక ప్రవీణ్‌కుమార్, కందికట్ల రాజేశ్వరమ్మ, యశ్వంత్ సింగ్, ఫణిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మధ్యనే ఉంటున్న



**నెల్లూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త-వైద్యం** నేను ఎమ్మెల్యే అయిన దగ్గర నుండి కూడా ఇప్పటి వరకు ప్రజల మధ్యనే ఉంటూ వాళ్ళ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి సంస్థ శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శనివారం నగర నియోజకవర్గ పరిధిలోని 50వ డివిజన్ పినాకిని పార్కు, తదితర ప్రాంతాల్లో అన్ని శాఖల అధికారులతో కలిసి మంత్రి నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ ఎవరో అవగాహన లేని వారు ఓ వీడియో విడుదల చేశారని, వారికి చెబుతున్నా.. ఇక్కడ ఎవరు డమ్మీ ఎమ్మెల్యేలు, డమ్మీ మంత్రులు లేరని, ప్రజల మధ్యన, ప్రజల కోసం పని చేసే ఎమ్మెల్యేలు, మంత్రులు మాత్రమే ఉన్నారని సుతిమెత్తగా మంత్రి నారాయణ హెచ్చరించారు. ఇక్కడంతా షాడో ఎమ్మెల్యే, షాడో మంత్రులు లేరని, అంతా నా కనుసన్నల్లోనే జరుగుతుందని బల్లగిద్దినట్లు చెప్పారు. ప్రజలకు నిజాలేమిటో తెలుసని, తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన రెండు లక్షల 39 వేల మంది ప్రజల బాధ్యత నాపై ఉందని, దానికి అనుగుణంగా పని చేసేందుకు తానెప్పుడు సిద్ధంగానే ఉన్నానని స్పష్టం చేశారు.

**ప్రణాళికాబద్ధంగా ఆపరేషన్ బుడమేరు:**

నెల్లూరులో కుటుంబ సమేతంగా వెళ్లి ఆహ్లాదం పొందేందుకు స్థలాలు లేకుండా పోయాయన్నారు. 2014 నుండి 2019 వరకు పార్కులను అభివృద్ధి చేశామని, నెక్లెస్ రోడ్డును సైతం కొంత మేర డవలప్‌మెంట్ చేశామని, అయితే గత వైసీపీ ప్రభుత్వం వాటి నిర్వహణ మరచిపోవడంతో నేడు అధ్వానస్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే నేడు కూటమి ప్రభుత్వం ప్రజల ఆశీర్వాదంతో రావడంతో నెల్లూరు ప్రజల నగరాభివృద్ధి, ప్రజల ఆహ్లాదం కోసం ఎన్ని పార్కులైతే ఉన్నాయో వాటన్నింటి అభివృద్ధి చేస్తామని మాటిచ్చారు. 204 పార్కులు ఉన్నాయని, వాటన్నింటిని డెవలప్‌మెంట్ చేస్తామన్నారు. రూరల్ ప్రాంతంలో ఉన్న స్వర్ణాల చెరువునుటూరిజం ప్లేస్‌గా చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. సిటీ పరిధిలో అయితే పినాకిని పార్కును తాను, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పరిశీలించామని, ఈ ప్రాంతంలో కూడా టూరిజం పార్కుగా చేయడంతో పాటు బోటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని చేసేందుకు కొన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి, గతచేసిన తప్పిదాల వల్ల ఖజానా ఖాళీ కావడంతో ఏమి చేయలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అయినప్పటికి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబు డెలవప్‌మెంట్‌ను కోరుకుంటారని, తద్వారా యువతకు భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. పినాకిని పార్కును మరో ఆరు నెలల్లో టూరిజం పార్కుగా అభివృద్ధి చేసేందుకు ఆయా శాఖల అధికారులను ఆదేశించామన్నారు. దీంతో చుట్టు పక్కల ప్రాంతాల వారికి ఎంతో సౌలభ్యంగా ఉంటుందని తెలిపారు. పెన్నా బ్యారేజిని సైతంలో తాను పరుగులు పెట్టించి 85 శాతం మేర పూర్తి చేయిస్తే.. మొన్న వాళ్లేదో వచ్చి రంగులు వేసి అంతా వారే పూర్తి చేసినట్లు మెహర్బాని చేశారని ఎద్దేవ చేశారు. స్వర్ణాల చెరువు వద్ద ట్యాంకు బండ్, పార్కు అభివృద్ధి చేస్తామన్నారు. పారుదల కాలువలను ఆక్రమించిన వారు మీకై మీరే ఖాళీ చేసి వెళ్లిపోవాలని మంత్రి హెచ్చరించారు. పేదలు నిరుపేదలకు మాత్రమే ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తామని చెప్పారు. గత చేదు అనుభవాలు, భవిష్యత్తు ప్రయోజనాల దృష్ట్యా నెల్లూరులో ఇక ఆపరేషన్ బుడమేరు స్టార్ట్ చేస్తున్నామని, ఇందుకు సహకరించాలని కోరారు. కార్పొరేషన్‌ను, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, స్వచ్ఛమైన తాగునీటి పథకం, తదితర పనులతో పాటు అసంపూర్తిగా ఉన్న పనులన్నీ త్వరితగతిన పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. ఓ పద్ధతి పాడు లేకుండా వాళ్ల మాదిరిగా తాము చేయమని అధికారులు పూర్తిగా నివేదికలు ఇచ్చిన తర్వాతనే ఓ క్రమపద్ధతిలో తొలగింపు చర్యలు చేపడతామన్నారు. ఇందుకు ప్రజలు కొంత సమయం ఇచ్చి సహకరించాలని మంత్రి కోరారు.

## సభ్యత్వ నమోదు భారీ సంఖ్యలో జరగాలి- పార్టీ బలోపేతానికి కృషి చేయాలి




**నెల్లూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు జిల్లాలో బీజేపీకి బలమైన నేతలు ఉన్నారు.. జిల్లాలో బీజేపీ సభ్యత్వాన్ని భారీ సంఖ్యలో పెంచాలని ఆ విధంగా ప్రతి నాయకుడు కార్యకర్త పని చేయాలని కేంద్ర భారీ పరిశ్రమల ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ పేర్కొన్నారు. శనివారం నగరంలోని బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో శ్రీనివాస్ శర్మ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీలో సభ్యత్వ కార్యక్రమం అనేది ఒక పవిత్రమైన కార్యక్రమం అని, సెప్టెంబర్ 2వ తేదీ నుండి ప్రారంభమైన కార్యక్రమం దేశంలోనే 8 కోట్ల సభ్యత్వం చేసుకున్నారని, రాష్ట్రంలో కూడా పెరుగుతావుందని అనేక మంది యువకులు పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారని, సభ్యత్వం వేగవంతం చేయాలని 15వ తేదీ వరకు సమయం ఉందని అన్నారు. ఎవరైతే బీజేపీ సభ్యత్వంలో కార్యకర్తలుగా జాయిన్ అయి ఉన్నారో వారు రాబోయే రోజుల్లో మండల అధ్యక్షులుగా జిల్లా అధ్యక్షులుగా రాష్ట్ర అధ్యక్షులుగా లేదా పార్లమెంటు సభ్యుడిగా అసెంబ్లీ సభ్యుడిగా ప్రధానమంత్రి స్థాయి వరకు కార్యకర్త వెళ్ళగలరని అది ఒక్క భారతీయ జనతా పార్టీలోనూ సాధ్యమని ఆయన తెలిపారు. ఇవాళ శ్రీనివాస్ వర్మ కేంద్ర మంత్రి కాగలిగాడు అంటే అది ఒక్క భారతీయ జనతా పార్టీలోనే కాగలడని మనందరం తెలుసుకోవాలని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కష్టపడి పని చేసేటువంటి కార్యకర్తలనిమనం ప్రోత్సహించాలని పెద్ద ఎత్తున యువకుల్ని ఆహ్వానించాలని నెల్లూరు జిల్లాలో పెద్ద ఎత్తు సభ్యత్వం చేయాలని ఆయన కోరారు. నెల్లూరు జిల్లాలో అనేక మంది నాయకులు జాతీయ స్థాయిలో ఎదిగాని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వాకాటి నారాయణరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, రాష్ట్ర సెల్స్ ఇన్‌ఛార్జీ సురేందర్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి విల్సన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, కమల, జిల్లా ప్రధాన కార్యదర్శులు గడ్డం విజయ్ కుమార్, యరబోలు రాజేష్, యశ్వంత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణగా దర్శనమిచ్చిన కన్యకాపరమేశ్వరి



**నెలూ్లరు,అక్టోబరు5 ప్రభాతవార్త-విద్య** శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మూడవరోజు శనివారం నగరంలోని స్దానిక స్టోన్‌హౌస్‌పేటలో వెలిసియున్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వకరి అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. మూలవర్లకు నేతి మిఠాయిలతో ప్రత్యేక అలంకారాన్ని గావించారు. ఉభయకర్తలుగా రశీ వెంకటప్రసాద్ రా అండ్ బాయిల్డ్ ఐస్ మిల్ అధినేతలను వేముల ప్రసాద్,సుజాత, వేముల రామమూర్తి ,దోరసాని ,పబ్బిశెట్టి వెంకటేశ్వర్లు,శైలజలు వ్యవహరించారు. సాయంత్రం శ్రీ ముకుంద గీత భక్తు మండలి ఆధ్వర్యంలో లలితా సహస్రనామ నాగామృతాన్ని పారాయణం చేశారు. ఈ సందర్భంగా ఆలయ పాలక మండలి ఛైర్మన్ కోట గురుబ్రహ్మం, ఆలయ గౌరవాధ్యక్షులు కొండా ప్రవీణ్ శంకర్, ఆర్యవైశ్యమహాసభ రాష్ట్ర నేత శేగు షణ్ముకరావులు మాట్లాడుతు అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలను కన్నుల పండుగలా జరుపుతున్నామన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలోపాల్గొని అమ్మవారిని దర్శించి తీర్ద ప్రసాదాలు తీసుకోవటం సంతోషంగా ఉందన్నారు. గడిచిన మూడు రోజులుగా ఎటువంటి అవాంచనీయ సంఘటలను జరుగకుండా గట్టి చర్యలు తీసుకోవటం జరిగిందని, రానున్న రోజుల్లో కూడా ఇందే పటిష్టంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తామన్నారు. కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు ఎంపి ఆంజనేయులు, పాలక మండలి ప్రదాన కార్యదర్శి నిచ్చెనమెట్ల చిరంజీవి, కోశాధికారి జనార్దనరావు, ఉపాధ్యక్షులు వేముల ప్రసాద్, సహాయ కార్యదర్శి మునగా వెంకటేశ్వర్లు, ఉత్సవ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## కలువాయమ్మ సేవలో సుధాకర్‌యాదవ్ దంపతులు



**కలువాయి అక్టోబర్ 5 ప్రభాతవార్త** కలువాయి గ్రామ శక్తి స్వరూపిణి శ్రీ కలువాయమ్మ అమ్మవారిని శనివారం ప్రముఖ పారిశ్రామికవేత్త దూడల సుదాకర్‌యాదవ్ ,మాదవి దంపతులు వారి కుటుంబసభ్యులు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో వారికి దేవస్థానంలో పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గాయిత్రి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దూరప్రాంతాల నుండి పెద్దఎత్తున దేవస్థానంకు చేరుకొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

## శ్రీలక్ష్మీదేవి అలంకారంలో కామాక్షితాయి



**సంగం అక్టోబర్ 5 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని సంగమేశ్వర స్వామి, కామాక్షితాయిదేవి సన్నిధిలో శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా అమ్మవారు లక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## జిల్లా ఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలిసిన మాదాసు



**కలువాయి అక్టోబర్ 5 ప్రభాతవార్త** జిల్లా ఎస్‌పి కృష్ణకాంత్‌ను మాజీ శాసనమండలి సభ్యులు మాదాసు గంగాదరం మర్యాదపూర్వకంగా కలిశారు.పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. మంత్రిని కలిసిన మాదాసు రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణను మాజీ శాసనమండలి సభ్యులు మాదాసు గంగాధరం మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి అయిన తరువాత నారాయణను మాదాసు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా రాజకీయ పరిణామాలపై ఆయనతో చర్చించారు.

## దామచర్ల సత్యకు శుభాకాంక్షలు తెలిపిన ఇంటూరి



కందుకూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త మంగళగిరిలో ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దామచర్ల సత్యని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టీడీపీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్.

## నూకసానిని కలిసిన బీసీ కులాల జేపీసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు



**ఉలవపాడు, అక్టోబర్ 5, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన 139 బీసీ కులాల జేపీసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలాజీ రాజకీయ పార్టీలో వివిధ హోదాల్లో పదవులు పొంది నేడు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయటం చాలా సంతోషకరమని శ్రీనివాసులు అన్నారు. బాలాజీకి చైర్మన్ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి జిల్లా ప్రజా ప్రతినిధులకు శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ కులాల జనాభా దామాషా ప్రకారం పార్టీలో మొదట నుండి ఉన్నటువంటి వ్యక్తులు కూడా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

## కంటైనర్ టెర్మినల్‌ను పునరుద్ధరించాలి



**నెల్లూరు అక్టోబర్ 5, ప్రభాతవార్త-వైద్యం** కేంద్ర భారీ పరిశ్రమల, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మకు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మాజీ ఎమ్మెల్సీ మాజీ మంత్రి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ముత్తుకూరు కృష్ణపట్నం పోర్టులో తిరిగి కంటైనర్ కరింనగర్‌లోని పునరుద్దరించాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. శనివారం నెల్లూరు నగరంలోని వీఆర్సీ మైదానంలో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తదితరులతో కలిసి పాల్గొన్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వారితో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ మూసివేయడంతో 10 వేల మంది ఉద్యోగాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వానికి కూడా పన్నుల రూపంలో ఏడాదికి వెయ్యి కోట్ల రూపాయల ఆదాయం పోయిందని సోమిరెడ్డి వెల్లడించారు. కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరణ విషయంలో ప్రత్యేక చొరువ తీసుకోవాలని శ్రీనివాస వర్మని అభ్యర్థించారు. తమిళనాడు మత్స్యకారులు తరచూ వేటకు ఈ ప్రాంతానికి వస్తుండటంతో ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నాయని, సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు సోమిరెడ్డి ఆయనను కోరారు.

## కావలి ఎక్సైజ్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులు



**కావలి, అక్టోబర్ 05 ప్రభాతవార్త** కావలి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న టి.లక్ష్మణస్వామిని ఉదయగిరికి బదిలీ అయ్యారు. ఇందుకూరుపేట నుండి కావలి ఎక్సైజ్ సిఐగా శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టారు. కావలి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గంజాయి, సారా విక్రయాలపై ఉక్కుపాదం మోపుతామని ఆయన హెచ్చరికలు చేశారు. కొత్తగా వచ్చిన సిఐను సిబ్బంది పలువురు కలిసి అభినందనలు తెలిపారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయంలో అన్నపూర్ణదేవి అలంకారం



**కావలి, అక్టోబర్ 05 ప్రభాతవార్త** కావలి పట్టణ కొత్తబజారులో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకాప రమేశ్వరి ఆలయంలో శనివారం ఆలయ అర్చకు లు సుబ్బుస్వామి అన్నపూ ర్ణదేవి అలంకారాన్ని చేశా రు. మహిళలు పారాయ ణం చేశారు. ఉదయం, రాత్రి భక్తులు ఆలయకమిటి నిర్వాహకులు తీర్థప్రసాద వినయోగం చేశారు. భక్తులు అలంకారాన్ని దర్శించి

## హిందువుల స్మశానవాటికకు మట్టి తోలుకోవడం వైసిపికి నష్టమా..?



**ముత్తుకూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త** హిందు స్మశాన వాటికకు మట్టి తోలుకొని లెవెలింగ్ చేయడం సర్వేపల్లి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఏమి నష్టమని, ప్రతి నిత్యం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆ ఆరోపణలను తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం హిందువుల స్మశాన వాటికలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి గత ఐదేళ్ళలో హిందువుల స్మశాన వాటికను పట్టించుకోకుండా స్మశాన వాటికనే నిరుపయోగంగా ఉంచారన్నారు. హిందువుల కర్మకాండల కోసం స్మశాన వాటికకు మట్టి తోలి లెవెలింగ్ చేస్తుంటే సర్వేపల్లి నియోజకవర్గంలో ముత్తుకూరు మండలంలో భారీగా మట్టిని తరలించి లక్షలు సంపాదించుకుంటున్నారని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం వైసిపి తగునా అన్నారు. ఆ ఐదేళ్ళలో స్మశానాన్ని అభివృద్ధి చేసి ఉంటే ఈరోజు ఈ దుస్థితి ఉండేది కాదన్నారు. స్మశానంకు వెళ్లే దారిలో ఎక్కువ దుర్గంధం, పారిశుద్ధ్య లోపం ఎక్కువగా ఉండడం వల్ల స్మశానానికి పోవాలన్నా కూడా నానా ఇబ్బందులు పడేవారన్నారు. ఇప్పుడు స్మశానానికి రూపురేఖలు మారుస్తున్నామన్నారు. ఎవరైనా వైసిపి నాయకులు వస్తే ఆ స్మశానాన్ని చూపిస్తామని అప్పటికి ఇప్పటికి తేడా వారికి తెలుస్తుందన్నారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నీతి నిజాయితీ గల నాయకుడని ప్రజల్లోనే ఉంటాడని వైసిపి శ్రేణులు గమనించారన్నారు. సోమిరెడ్డి పైన అర్థరహిత విమర్శలు మానుకోకపోతే వైసిపి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, టిడిపి మైనారిటీ నాయకులు అబ్దుల్ షఫీ ఉల్లా, మత్స్యకార విభాగ నాయకులు అక్కయ్యగారి ఏడుకొండలు, టిడిపి పట్టణ అధ్యక్షులు బొల్లిగర్ల శ్రీనివాసులు, మాజీ ఉప సర్పంచ్ సుంకర శ్రీనివాసులు, వార్డు సభ్యులు మణి, శివ, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మదేవం పంచాయితీ కార్యదర్శి లెనిన్‌ను సన్మానించిన టిడిపి యువ



**ముత్తుకూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త** బ్రహ్మదేవం పంచాయితీకి సాధారణ బదిలీలో వచ్చిన పంచాయితీ కార్యదర్శి లెనిన్‌ను సర్వేపల్లి ఐటి విభాగ నాయకులు తిరుమలశెట్టి సతీష్ నాయుడు ఆయన చాంబర్‌లో శనివారం శాలువాలతో ఘనంగా సత్కరించారు. అలాగే ఇక్కడ పని చేసిన పంచాయితీ కార్యదర్శి వాసుదేవరావును కూడా సన్మానించారు. ఈ సందర్భంగా సతీష్ నాయుడు మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేసిన అధికారులకు ఎక్కడకి వెళ్లినా మంచి గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. ప్రజల మన్ననలను పొందిన అధికారులు బదిలీ పై వెళ్తుంటే ఒక రకమైన బాధ ఉంటుందని అయితే ఉద్యోగ రిత్యా మార్పులు, చేర్పులు వారికి ఉంటాయని ఆయన తెలిపారు. పంచాయితీలో అభివృద్ధికి కృషి చేయాలని సమస్య లేకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నన్నం దీనయ్య, వాకాటి నాగేంద్ర బాబు, పత్తిపాటి సురేష్, దాసరి శివప్రసాద్, శివప్రసాద్, దాసరి కృష్ణయ్య, బట్టికాల మణి, జయంపు బాబు, పసుపులేటి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాజరాజేశ్వరి అమ్మవారికి కొండ్రెడ్డి ప్రత్యేక పూజలు



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త** శ్రీదేవి శరన్నవరాత్రుల నేపథ్యంలో నెల్లూరు నగరంలోని దర్గామిట్టలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి నెల్లూరు విజ య డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి శనివారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఆయన శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలోఅమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు ప్రధాన అర్చకులు ఆలయ అధికారులు, ప్రధాన అర్చకులు ఆలయ మర్యాదలతో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డికి స్వాగతం పలికారు. శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న వారిలో కొండ్రెడ్డి రంగారెడ్డి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా - ఆర్‌డిఒ



**ఆత్మకూరు, అక్టోబర్5ప్రభాతవార్త:** ఆత్మకూరు సబ్‌డివిజన్ పరిధిలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఆత్మకూరు నూతన ఆర్‌డిఒ భూమిరెడ్డి పావని పేర్కొన్నారు. ఆత్మకూరు ఆర్‌డిఒగా శనివారం ఆమె కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆత్మకూరు డివిజన్ పట్ల పూర్తిస్థాయి సమాచారాన్ని తెలుసుకుంటానన్నారు. రెవెన్యూ సమస్యలకు సంబంధించి పెండింగ్ విషయాలపై దృష్టిసారించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు సత్వరంగా సేవలందించడానికి తాను ముందుంటానన్నారు. ఆర్‌డిఒ కార్యాలయ సిబ్బంది సహకారంతో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్‌డిఒ పావనికి కార్యాలయ సిబ్బంది, పలువురు ప్రముఖులు ఆమెకు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించాలి



**విడవలూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త** మండలం వరిణి గ్రామ పంచాయితీ కార్యదర్శి సనపల విజయలక్ష్మి నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. పంచాయితీలో ప్రజలకు సమస్యలు తలెత్తకుండా దృష్టిసారించాలని కోరారు. పంచాయితీ కార్యదర్శి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధికి తోడ్పడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు మాధవ్, ముద్దులూరు రాజా, తిరుపతి, రఘు తదితరులు పాల్గొన్నారు.

## నేటి సమాజంలో మహిళలు చట్టాలు తెలుసుకుని మంచిగా మెలగాలి



**కావలి, అక్టోబర్ 05 ప్రభాతవార్త** నేటి సమాజం లో మహిళలు చట్టాలు తెలుసుకుని మంచిగా మెల గాలని జిల్లా శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ కె.రామ శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. కావలి పట్టణం లోని ఐసిడియస్ కార్యాలయంలో శనివారం జిల్లాన్యాయసేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో విధాన్ సే సమధాన్ పేరుతో మహిళలకు చట్టాలు - సంక్షేమ పథకాల పట్ల న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గృహహింస చట్టం, మనోవృత్తి వరకట్నం, సంక్షేమ పథకాలు, తదితర చట్టాలు, అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో కావలి మండల లీగల్ సర్వీసెస్ అథారిటి ఛైర్మన్ యం.శోభ మాట్లాడుతూ మహిళలు చట్టాలు తెలుసుకుని ధైర్యంగా పోరాడి గౌరవజీవితం గడపాలన్నారు. ఈ సదస్సులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుధాకర్, అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జి.విక్రమ్‌సిన్హా, సిడిపిఓ.సౌజన్య, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కాటా సురేంద్రరెడ్డి, లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్, న్యాయవాదులు యస్‌యక్స్.కెనడి, జయలక్ష్మి, రిసోర్స్ పర్సన్ కె.స్వరూప, రూరల్ యస్‌ఐ కె.తిరుమలరెడ్డి, లోక్ అదాలత్ మెంబర్ యం.మాలకొండారెడ్డి, ఎసిపిడిఓ శారద, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల జలాలను విడుదలచేసి చెరువులను నింపండి




**జలదంకి, అక్టోబర్5, ప్రభాతవార్త:** సోమశిల జలాలను విడుదలచేసి కావలి కాలువద్వార మండలంలోని చెరువును నింపాలను ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం డిమాండ్‌చేసింది.స్థానిక సురే చెంచురెడ్డి భవన్‌లో రైతుసంఘం,వ్యవసాయ కార్మికసంఘం,సిపిఎం నేతలు విలేఖర్ల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు.ప్రస్తుతం మండల రైతులు వ్యవసాయ పరంగ ఎదుర్కొంటున్న కడగండ్లపై వారు ఏకరువుపెట్టారు.నారు మడులకు దుక్కెలు సిద్దంచేసి వరుణదేవుడి కరుణకోసం ఆకాశంవైపు ఎదురుచూస్తున్న తరుణంలో వర్షంజాడ లేనేలేదని అన్నారు.అయితే అదునులో నార్లుపోసుకుంటేకాని రేపు నాట్లు వేయలేరని వివరించారు.ఈపరిస్థితులలో ఒక్కటే మార్గమని అదేంటంటే సోమశిల జలాలతో కొంతమేర చెరువులను నింపడమేనన్నారు.గత వైసిపి పాలనలో కర్షకలోకాన్ని గాలికొదిలేసి కేవలం ప్రకటనలకే పరిమిత మైన సందర్భంలో ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి పంపారని అయితే ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వానికి పట్టంకడితే దాదాపు మూడు నెలలకు పైబడిన నేటికి సిఎం చంద్రబాబు నాయుడురైతుల స్థితిగతులపై దృష్టిపెట్టకపోవడం శోచనీయమని పెదవివిరిచారు.ప్రధానంగ కావలి కాలువ పూడికతీత పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టవలని వుందని వారు స్పష్టంచేశారు.ఆపని చేయకుండ జలాశయంనుంచి నీరు విడుదల చేసినా క్రింది ప్రాంతానికి అరకొరగానే నీరు చేరుతాయనిఫలితంగ రైతుల నీటికష్టాలు ఎప్పటి మాదిరేనని వారు విశ్లేసించారు.ఇక సిఎం చంద్రబాబునాయుడు ఎన్నికల హామీల్లో రైతులను ఆదుకుంటామని ఏవేవో ప్రకటనలు గుప్పించాడని అమలులో ఇప్పటి వరకు ఆవూసేలేదని దుయ్యబట్టారు.ఇకపోతే సబ్సిడిపై విత్తనాల సరఫరాలేదు,పచ్చిరొట్ట విత్తనాల సంగతే మరచారని తూర్పారబట్టారు.రైతన్నలకు పంటరుణాల విషయంలో బ్యాంకర్లు మీనమేషాలు లెక్కిస్తున్నారని,ఇచ్చినరుణాలకు వడ్డీమాఫీ ఆచరణలో విఫలమాయ్యరని ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికైన కౌలురైతులు అందాల్సిన బెనిఫిట్స్ వారిదరిచేరేల చర్యలుతీసుకోవాలని సూసించారు,రెవెన్యూ పరంగ చూస్తే అదికారులు లంచంలేనిదే ఏపని చేయని పరిస్థితి దాపురించి వుండడంవల్ల ప్రజలు అనేకఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.డబ్బు తీసుకొనికూడా అదికారులు సమగ్ర పత్రాలు ఇవ్వకుండ తప్పుల తడక పత్రాలు ఇచ్చి అందర్నీ బావురు మనిపిస్తున్నారని మండిపడ్డారు.తహసిల్‌దార్ కార్యాలయాల పనితీరుపై అదికారులు నిఘాపెట్టి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలసివుందని అన్నారు.కావున పాలకులు రైతాంగ సమస్యలపై దృష్టిపెట్టి సకాలంలో వడ్డీలేని పంటరుణాల మంజూరు,వ్యవసాయ పరికరాలు,సబ్సిడిపై విత్తనాలు,పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలుచేసి గిట్టుబాటు ధరకల్పించాలని నేతలు డిమాండ్ చేశారు.ఈసమావేశంలోజిల్లా రైతుసంఘ ఉపాధ్యక్షుడు రావి మాల్యాద్రి,సిపిఎం కార్యదర్శి మేలంగి ఆంతోనిబాబు,వ్యవసాయ కార్మికసంఘ నేత కుట్టుబోయిన తిరుపాలు రైతుసంఘ నేత గోసు ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## రెవిన్యూ సమస్యల పరిష్కారానికి చోరవ చూపండి ...జనసేనాని



**వరికుంటపాడు, అక్టోబర్ 5,ప్రభాతవార్త :** మండలంలో నెలకొని ఉన్న రైతాంగ సమస్యల పరిష్కారానికి చోరవ చూపాలి అంటూ మండల జనసేన పార్టీ నేతలు తహశీల్దార్ ను కోరారు.శనివారం తహశీల్ధార్ కార్యాలయం నూతనంగా తహశీల్ధార్ భాధ్యతలు చేపట్టిన పసుపులేటి హేమంత్ కుమార్ ను జనసేన మండలాధ్యక్షుడు రసూల్ పఠాన్ ఆధ్వర్యంలో పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జనసేన నేతలు అనేక రకాల రెవిన్యూ సమస్యలను తహశీల్ధార్ కు దృష్టికి తీసుకుపోగా ఆయన స్పందించి ప్రతి సమస్యను పరిశీలించి ,పరిష్కరిస్తానని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమములో జనసేన నేతలు మేడిద వెంకట్,సంచిబోయిన మాధవ్,కాకుమాని వెంకట్,మానం నిఖిల్,మట్టే హరిష్,అనిల్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## యంఎల్‌ఏ కాకర్ల చేతుల మీదుగా గంగమ్మకు జలహారతి



**కలిగిరి, అక్టోబర్05, ప్రభాతవార్త;** ప్రజల దాహార్తి, మూగజీవుల దాహార్తి తీర్చే సోమశిల ఉత్తరకాల్వ నీటిని శనివారం మండల కేంద్రమైన కలిగిరి, జిర్రా వారిపాళెంవద్ద యంఎల్‌ఏ కాకర్లసురేష్ వదిలి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి గగమ్మకు జలహారతి ఇచ్చారు. ఈసందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూఉదయగిరి అబివృద్ధికోసం, ఇక్కడి ప్రజలు, రైతులు బాగుకోసం ఎంతైనా పాటుపడతానన్నారు. ఉదయగిరి నియోజకవర్గం మెట్ట ప్రాంతమైనందున ఇక్కడ సాగునీరు, తాగునీటికి కష్టాలు తప్పడం లేదన్నారు. ఇదేవిషయం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లి జిల్లా సమావేశంలో కోరినమీదుట మనకు సోమశిలనుండి 700 క్యూసిక్కుల నీరు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈనీరు మర్రిపాడు, అనంతసాగరం, ఎయస్‌పేట, కలిగిరి,కొండాపురం మండలాలమీదుగా పవహించి ప్రకాశం జిల్లా రాళ్లపాడు ప్రాజెక్టుకు చేరవలసి ఉందన్నారు.అయితే అక్కడక్కడా కాలువ కొంత పూడిపోవడం మరికొన్నిఇబ్బందుల వల్ల నీరు చివరకు చేరడం లేదన్నారు. దీనికోసంప్రభుత్వం కొంత డబ్బును ఇవ్వడం జరిగినా పనులు కాలేదన్నారు.ప్రభుత్వం ఆలోసించిఇలాంటి పనులను జాతీయ గ్రామీణ ఉపాది హామీ పనుల ద్వారా చేయాలన్నారు. ప్రజల తాగునీటి అవసరాలకోసం విడుల చేయడంజరిగిందన్నారు.ఇక్కడ వర్షాలు అదికంగా కురవనందున తాగనీరు అవసరం ఎంతైనా ఉందన్నారు.సాగునీటి కోసం మరియొకసారివచ్చే నెలలో అధిరారులతో మాట్లాడి నీరు తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈప్రాంత రైతులు ఇబ్బందులు తెలుసుకొని ఉత్తరకాల్వపై జిర్రావారి పాళెం రైతులకోసం కాలువపై కల్వర్టుకుకృషిచేస్తాననిరైతులకు హామీ ఇచ్చారు. అదేవిదంగా నేషనల్ హైవేకి ఇరువైపులాడ్రైనేజి ఏర్పాటు చేసేవిదంగా కృషి చేస్తామన్నారు.ఉదయగిరినియోజకవర్గం అబివృద్ధి చెందాలంటే వెలుకొండ ప్రాజెక్ట పూర్తికావాలని ఆనీరు. గండిపాళెం ప్రాజెక్టుకు వచ్చి అక్కడనుండిఈప్రాంతానికి రావలసి ఉందన్నారు.ఇచ్చినమాట నెలలో నిలబెట్టుకున్న యంఎల్‌ఏ;గత నెలలో కలిగిరి పెద్దచెరువు ఆదునీకరణ పనుల శంకుస్తాపనకు వచ్చిన యంఎల్‌ఏ దృష్టికి అక్కడికి వచ్చిన ప్రజలు తాగునీటికోసం ఉత్తరకాల్వ నీటిని విడుదల చేయించాలని కోరగా తప్పక చేయిస్తానని ఆనాడు ఎంఎల్‌ఏ రైతులకు మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం నెల తిరగగముందే సోమశిల నీరు కలిగిరి ,కొండాపురం మండలాల్లో ప్రవహించడంతో పనిచేసే శాసనసభ్యులుగా కాకర్ల సురేష్ అనతి కాలంలోనే ప్రజలమన్ననలను యఅందుకున్నారు. ఈకార్యక్రమంలో కలిగిరి మండల పార్టీ అధ్యక్షులు బిజ్జం క్రిష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్సి మన్నేటి వెంకట రెడ్డి,నాయకులు చీమల తాతయ్య,మల్నేని శ్రీనివాసులు నాయుడు,బొల్లినేని రామారవు, గన్నమనేని శ్రీనివాసులునాయుడు, కాకు మహేష్,బాసిం నరిశింహులు నాయుడు,జనసేన కలిగిరి మండల పార్టీ అధ్యక్షులు బండారు లక్ష్మీన్నారాయణ, జిర్రా అంకిరెడ్డి,దామా మహేష్,జూపల్లి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణా దేవి అలంకారంలో రాపూరమ్మ తల్లి



**రాపూరు, అక్టోబరు5 ప్రభాత వార్త** మండల కేంద్రమైన రాపూరు గ్రామ దేవత రాపూరమ్మ తల్లికి నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా అమ్మవారికి మూడవ రోజైన శనివారం శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగాఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. సాయంత్రం అమ్మవారికి పలు రకాలైన పుష్పాలతోశోబాయమానంగా అలంకారం నిర్వహించి శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారం చేశారు. పెద్ద ఎత్తున భక్తులు ఈకార్యక్రమంలో పాల్గొని శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారంలో వున్న రాపూరమ్మ తల్లిని దర్శించుకోని పూజలు నిర్వహించారు.రాత్రి 9 గంటలకు అమ్మవారికి పల్లకీ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఉభయ కర్తలుగారాపూరు కాపువీధికి చెందిన వెలుగోటి గోపాల్ రెడ్డి, మరియు స్వర్ణా భార్గవీలు వ్యవహరించారు.

## నృసింహుని నిత్య అన్న ప్రసాదానికి రూ.1,01,632 విరాళం



**పెంచలకోన (రాపూరు), అక్టోబరు5 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన లోని శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహుని నిత్య అన్న ప్రసాదానికి కడప వాస్తవ్యులు కల్లూరు వెంకటప్ప ధర్మపత్ని వెంకటమ్మ వారసుడు హరేంద్ర రూ.1,01,632 విరాళం శనివారం అందజేశారు. కోనకు వచ్చిన స్వామి వారి భక్తులైన వీరు ముందుగా శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామిని, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారిని, శ్రీ అంజనేయ స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఆస్థాన మండపంలో అన్న ప్రసాదానికి సంబందించిన ఈ విరాళాన్ని ఆలయ డిప్యూటీ కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి,ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామికి ఆందజేశారు.ఈ సందర్భంగా స్వామి వారి అన్న ప్రసాదానికి విరాళం అందజేసిన స్వామి భక్తులకు డిప్యూటీ కమీషనర్ స్వామి వారి చిత్రపఠాన్ని, స్వామి వారి ప్రసాదాలను ఆందజేశారు.

## మెడికల్ కళాశాలలో సీట్లుసాధించిన ఓవెల్ విద్యార్థులకు అభినందన



**నెల్లూరు,అక్టోబరు5 ప్రభాతవార్త-విద్య** రాష్ట్రంలోని వివిధ మెడికల్ కళాశాలల్లో సీట్లు సాదించిన ఓవెల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు శనివారం నగరంలోని స్దానిక అన్నమయ్య సర్కిల్‌లోని ఆ కళాశాలలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓవెల్ విద్యాసంస్థల చైర్మన్ రంగిశెట్టి వేణు, సిఈఓ ఆర్.ప్రమీల లు ముఖ్యఅతిథులుగా పాల్గొని సీట్లు సాధించిన విద్యార్థులకు పుష్కగుచ్ఛాలు అందించి సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తమ విద్యార్థులు ఎవి.సుభావరి నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఎస్.కిషోర్, ఎం.సాయి లక్షణ్‌లు నెల్లూరు నారాయణ మెడికల్ కళాశాల, ఓ.శివశిశికర్ ఏలూరు ఆశ్రమ్ మెడికల్ కళాశాల, ఎస్.రమ్యశ్రీ కడప ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీట్లు సాదించి సత్తా చాటారన్నారు. జాతీయస్దాయిలో అనుభవం కలిగిన అధ్యాపకులతో అత్యుత్తమ శిక్షణ ఇవ్వటం తమ విద్యాసంస్దల ప్రత్యేకతన్నారు. రానున్న రోజుల్లో వైద్య విద్యలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషిచేసిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యాసంస్దల జిఎం.మహదేవ్, ఈడి బాలు,డిజిఎమ్స్ సుధీర్‌బాబు, సిబ్బంది పెద్దన్న, ఏజిఎం గంగాధర్, విద్య, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామికి విశ్వబ్రాహ్మణ సేవాసంఘంవారు గొడుగులు సమర్పణ

**కావలి రూరల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త** కావలి పట్టణం బృందావనం హౌసింగ్ కాలనీలో వేంచేసిఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం భక్తుల రక్షకుడు శ్రీ వెంకటేశ్వరస్వామికి ప్రతి సంవత్సరం జరుగు బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 7వతేది సోమవారం నూతన గొడుగులను తిరుమల తిరుపతి శ్రీ వెంక టేశ్వర స్వామివారికి చెన్నయ్ నగరం నుండి భక్తులు కాలినడకన తిరుమల శ్రీవారికి సమర్పించినట్లుగా కావలి పట్టణం మరియు మండల విశ్వబ్రాహ్మణ సేవా సంఘంవారు కూడా మిక్కిలి భక్తిశ్రద్ధలతో స్వామివారి ఉత్సవంనందు స్వామి వారికి రాజోపచారంగా గొడుగులు సమర్పించడం జరుగుతుందని కావలి పట్టణ ,మండల విశ్వబ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షులు పుత్తూరు సుధాచారి తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ గొడుగులు స్వామి వారికి బ్రహ్మోత్సవాల 5వరోజైన గరుడసేవ రోజు నూతన గొడుగులను స్వామివారికి అలంకరించడం జరుగుతుందని తెలియచేశారు. ఈ గొడుగులు సమర్పణ వలను భక్తులకు పాడిపంటలు, ప్రకృతినుంచి వచ్చు ఉపద్రవాల నుండి శాంతి,మంచి రాజ్యపాలన సంపదసృష్టి అభివృద్ధి జరుగుతుందని తెలియ చేశారు. ఊరేగింపు కావలి విష్ణాలయం గుడినుండి కావలి ట్రంకురోడ్డుమీదుగా మేళతాళాలతో, బాణాసంచాతో బృందావనం హౌసింగ్‌కాలని వద్దకు చేరుకోవడం జరుగుతుందని తెలియచేశారు. భక్తులు అందరూ ఈ గొడుగుల ఊరేగింపులో పాల్గొని శ్రీవారి దివ్యఆశీస్సులు పొందాలని కోరారు.

## సంయుక్త నృత్యకళానిలయం ద్వారా పలువురికి సహాయం




**కావలి రూరల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త** కావలి పట్టణం తుఫాన్‌నగర్‌లోని సంయుక్త నృత్యకళానిలయం నాట్యగురువు గంగపట్నం లిఖిత ఆధ్వర్యంలో శనివారం కావలి పట్టణం ఇందిరానగర్‌కు చెందిన ఇటీవల పక్షవాతకారణంగా మంచానికే పరిమితమైన షేక్.బాదుల్లాను ఆదుకునేందుకు దాత వినోద్‌కుమార్ సహకారంతో బాదుల్లా సతీమణి గౌసియాకు 25కెజిల బియ్యాన్ని అందచేయడం జరిగింది. అదే విధంగా కొన్ని సంవత్సరాల క్రితం ఆటో ప్రమాదంలో గాయపడి కావలి తుఫాన్‌నగర్‌కు చెందిన మంచానికే మరిమితమైన శ్రీనుకు దాత భానుకుమార్ సహకారంతో బ్యాక్‌రెస్ట్‌కిట్ ను అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా గంగపట్నం లిఖిత మాట్లాడారు. తమయొక్క నృత్యకళానిలయం ద్వారా పేదలకు సహాయం చేసిన దాతలు వినోద్‌కుమార్, భానుకుమార్‌లకు ధన్యవాదాలు తెలియచేశారు. సంయుక్త నృత్యకళానిలయం ద్వారా ప్రతి నెల ఒక సేవా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, నృత్యశిక్షణ పొందుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నగారిపాలెం పంచాయితి కార్యదర్శిని సత్కరించిన పెనుబాపల

**కావలి రూరల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం అన్నగారి పాలెం పంచాయితి కార్యదర్శిగా నూతన బాధ్యతలు చేపట్టిన షేక్.అబ్దుల్ సమద్‌ను శనివారం ప్రత్యేక కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ తెలుగుయువత కార్యదర్శి పెనుబాపల వెంకటేశ్వర్లు మర్యాద రపూర్వకంగా కలిసి ఆయనను దుశ్శాలువా, పూల మాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పంచాయితి కార్యదర్శిగా విశేష సేవలు అందించి అందరి మన్నలను పొంది ఎన్నో పురస్కారాలు అందుకున్న అబ్దుల్ సమద్ అన్నగారిపాలెం పంచాయితి కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని తెలియచేశారు. అనంతరం పంచాయితిలోని పలు విషయాలను చర్చించుకోవడం జరిగింది.



## ఐఎంఏ అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన పీహెచ్‌పీలు



**నెల్లూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త-వైద్యం** కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం పొగ తోటలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సి.అమరేంద్ర నాథ్‌రెడ్డి నెల్లూరు మెడికల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వై.రాములను మర్యాద పూర్వకంగా కలిసి శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌పీ జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులకు ఒక గైడ్‌లా ఉపయోగపడుతుందనడంలో సందేహం లేదని, నెల్లూరు బ్రాంచ్ అధ్యక్షులు ఐఎంఏ ని ఇంకా ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్తారనడంలో అతిశయోక్తి లేదన్నారు. వైద్యులకు కావాల్సిన సలహా సహకారాలు అందిస్తూ వైద్య విధానంలో నూతన పక్రియలు తెలియజేసేందుకు కూడా ఐఎంఏ తోడ్పడుతుందని తెలిపారు. ఇంకా వారి సమస్యలు పరిష్కరించడంలో కూడా ముందు ఉంటుందని, అన్ని సంఘాల కన్నా ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌కు ప్రత్యేక గౌరవం, గుర్తింపు ఉందని కొనియాడారు. వైద్యుల సంక్షేమానికి కృషి చేయడంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య, ఉప్పలపాటి రామదాసు, ఏవీ రాఘవులు, ఎం.శ్రీధర్‌రావు, బి.శంకరరావు, టి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణదేవిగా శ్రీ నాగరపమ్మ

**వరికుంటపాడు,అక్టోబర్ 5,ప్రభాతవార్త :** నవరాత్రులు సందర్భంగా వరికుంటపాడు ఉన్న శ్రీ నాగరపమ్మ ఆలయం నందు మూడవ రోజు అమ్మవారు అన్నపూర్ణదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చి ప్రత్యేక పూజలందు కుంది .తెల్లవారుజాము నుండే మహిళలు పెద్ద సంఖ్యలో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు,కాయ కర్పూరం సమర్పించి పూజలు నిర్వహించారు.వేద మంత్రోచ్ఛరణల నడుమ అమ్మవారిని అన్నపూర్ణదేవిగా అలంకరించారు.ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.



## మంత్రి భూపతిరాజును కలిసిన జిల్లా ఏపిఎస్‌జీజీఓస్ అసోసియేషన్ సభ్యులు

**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 5, ప్రభాతవార్త** నెల్లూరుకు విచ్చేసిన కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖా సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మని మర్యాదపూర్వకంగా నెల్లూరు జిల్లా ఏపిఎన్‌జీఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బందారుపల్లి వెంకటేశ్వర్లు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు



## నగరంలో తనిష్క్ షోరూం పునఃప్రారంభం

**నెల్లూరు,అక్టోబరు5 ప్రభాతవార్త-విద్య** వినియోగదారులకు మరింత విస్తృతంగా సేవలు అందించేందుకు తమ షోరూంను ఆత్యాధునిక హంగులతో ఆధునీకరించి పునఃప్రారంబించటం సంతోషంగా ఉందని టైటాన్ కంపెనీ లిమిటెడ్, జువెలరీ డివిజన్ అసోసియేటెడ్ ఉపాధ్యక్షులు శరద్ ఆర్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్దానిక అన్నమయ్య సెంటర్‌లో నూతనంగా నిర్మించిన తనిష్క్ జూవెలరీ షోరూం ను పునఃప్రారంబించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదులుగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి,తెలుగుదేశం నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలతో కలిసి పాల్గొని రిబ్బన్ కట్‌చేసి ప్రారంబించారు. ఈ సందర్బంగా శరద్ మాట్లాడుతు నూతన షోరూం ప్రారంబోత్సవం సందర్బంగా ప్రతి కొనుగోలుపై బంగారు కాయిన్ ను ఉచితంగా అందిస్తున్నామని, ఈ అవకాశం ఈనెల 6వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. 7143 చదరపు అడుగుల విస్తీర్ణం, తో అద్భుతమైన వజ్రాభరణాలు, బంగారు నూతన డిజైన్స్ అందుబాటులో ఉంటాయన్నారు. పండుగ కలెక్షన్ కాకతీయ రాజవంశం నగలు ప్రత్యేక ఆకర్షగా నిలుసు్తన్నాయన్నారు. అలాగే నూతన వదూవరులకు అర్ష కలెక్షన్, రివా ఎక్స్ తరుణ్ తహిలియానీ, రావా ఫీల్‌గ్రే, చందక్ వంటి క్లిష్టమైన ఎనామెల్ వంటి వర్క్‌కూడా ఎంతో నైపుణ్యంతో తయారు చేయటం జరగిందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతు నెల్లూరు రూరల్ పరిధిలో తనిష్క్ నూతన శాఖను ప్రారంబించటం అభినందనీయమన్నారు. వ్యాపారస్తులకు అండగా తమ ప్రభుత్వం ఉంటుందని గుర్తుచేశారు. దేశంలోనే ప్రముఖ సంస్దలు నేడు మన రాష్ట్రంలో పెట్టెబడులు పెట్టేందుకు ముందకు వస్తున్నాయని, కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రాబివృద్ధి జరుగుతుందన్నారు. అనంతరం మగువలు ప్రదర్శించిన ర్యాంప్ వాక్, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని విశేషంగా ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మలిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టైటాన్ కంపెనీ రీజినల్ బిజినెస్ మేనేజర్ వాసుదేవరావు, ఏబిఎం పూర్ణచంద్రరావు, స్టోర్ మేనేజర్ రాంబాబు, మహిధర్‌రడెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవి అలంకారంలో శ్రీ ఆర్యవైశ్య మహాలక్ష్మ అమ్మవారు



**బుచ్చి అక్టోబర్ 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెం కాశీపాళెంలోని ఆర్యవైశ్య మహా లక్ష్మమ్మ అమ్మవారి దేవస్దానంలో శరన్నవ రాత్రి వేడుకలలో భాగంగా అమ్మవారు అన్నపూర్ణాదేవి ( వెన్న అలంకరణలో) భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకొన్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కీర్తి శేషులు సరాబు పెంచలయ్య జ్ఞాపకార్ధం భార్య జయలక్ష్మీ కుమారులు శ్రీనివాసరావు,సౌమ్య, డాక్టర్ శ్రీదర్,డాక్టర్ కళ్యాణి వ్యవహరించారు. వెన్నతో అలంకరణ,పూలంగిసేవ నిర్వహించారు. సహస్రదీపా లంకరణసేవ ,ప్రసాదవితరణ నిర్వహించారు. శ్రీవెంకటేశ్వర మార్కెం దేయ వారిచే కోలటా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాలను కమీటి అధ్యక్షులు బండారు వేణుగోపాల్, కార్యదర్శులు సరాబు నాగేశ్వరరావు, అమర్తలూరు రాజా రమేష్, కమీటి సభ్యులు పర్యవేక్షించారు.

## ఉచిత పశు గర్భకోశ చికిత్సా కార్యక్రమం



**మర్రిపాడు, అక్టోబర్5ప్రభాతవార్త:** రైతులు పశువుల పట్ల అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పశువైద్యులను సంప్రదించాలని పశుసంవర్ధక శాఖ డిడి శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన మర్రిపాడులో పశుగణాభివృద్ధి, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్‌మిషన్ సహకారంతో ఉచిత పశుగర్భకోశ చికిత్సా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డిడి శ్రీనివాసులు మాట్లాడుతూ పశువుల్లో ఎదకురాని , తిరగ కట్టే పశువులకు పరిక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గేదెలకు, మేకలకు , గొర్రెలకు, కుక్కలకు గొంతువాపు నివారణా టీకాలు వేయడం, దూడలకు నట్టల నివారణా మందులు తాపడం , పశువులకు గాలికుంట వ్యాధి నివారణా టీకాలు వేస్తామన్నారు. టిడిపి మండల అధ్యక్షుడు ఆరికట్ల జనార్ధన్‌నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం 17వేల రూపాయల విలువగల పశువుల వ్యాధి నివారణా టీకాలను పంపిణీ చేసిందన్నారు. పాడి రైతులకు డాక్టర్ చేప్పే పలు సూచనలు, సలహాలు తప్పక పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి మాజీ అధ్యక్షుడు శాఖమూరి నారాయణ , పశువుల రైతులు పాల్గొన్నారు.

## మాలకొండ ఆదాయం రూ.11.4లక్షలు



**వలేటివారిపాలెం డిశంబరు అక్టోబరు 5, ప్రభాతవార్త** మాలకొండ నందలి శ్రీ మాల్యాద్రి లక్ష్మీనం`సిం హస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించుకున్నారు. త ద్వారా సా ్వమివారికి రూ.11,47,318లు మేర ఆదాయం సమకూ రింది .ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ భక్తులకు తీర్థప్రసాదాలు అ ందచేశారు.భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.8,800లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.19,600లు,వివాహాల నిర్వహణ వలన రూ. 13,000లు,తలనీలాలు టికెట్ వలన రూ.52,175లు,వాహనపూజల వలన రూ.5,360లు, ప్రత్యేకదర్శనం రూ.3,46,400లు, స్దలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.640లు,రూముల అద్దెలు రూ.28,990లు,కవర్ల అమ్మకం వలన రూ.9300లు, అన్నదానం నిమిత్తం రూ.4,22,088లు,లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.2,19,565లు, విరాళాలు 21,400,లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు.

## సచివాలయానికి సిఎం, డిప్యూటీ సింఎం చిత్రపటాలు పంపిణీ



విజమూరు, అక్టోబర్5ప్రభాతవార్త: వింజమూరు మండలం కాటేపల్లి పంచాయతీ పరిధిలోని సచివాలయానికి శనివారం స్థానిక టిడిపి నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చిత్రపటాలను అందజేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫోటోలను ఉంచాలన్న ఆదేశాల మేరకు స్థానిక టిడిపి నాయకులు పల్లా కృష్ణయ్య, మందాది చిన రాఘవరెడ్డి, పెద రాఘవరెడ్డి, ఉప్పుటూరు వెంకటరత్నం, కోదూరు శ్రీనివాసులు, ఎస్.కె.ఫయాజ్ , పల్లా మధులు చిత్రపటాలను అందజేశారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఈ కోసం రైతులు ఎదురుచూపులు

**కొడవలూరు (విడవలూరు), అక్టోబర్ 5, ప్రభాతవార్త** రెండు మండలాల రైతులు ఇరిగేషన్ ఏఈ కోసం ఇటీవల నుండి పడిగాపులు తప్పడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇటీవల కాలువల పూడికతీత సమస్యలపై తెలుపుటకు పలుమార్లు కార్యాలయంకు వచ్చినా ప్రయోజనం లేకపోయిందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యాలయంకు ఎప్పుడు వచ్చిన కాళీ కుర్చీ తప్ప అధికారులు కనిపించడం లేదని, ఎందుకు ఏఈ ఉండడం లేదో పలు అనుమానాలకు దారితీస్తున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు రైతన్నల కష్టాలు పట్టించుకోవాలని కోరుతున్నారు.



## మహిళలు హక్కులపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలి



**కోవూరు,అక్టోబర్5 ప్రభాతవార్త :** మహిళలు తమ హక్కులతో పాటు చట్టాలకు సంబంధించిన పలు విషయాలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని నెల్లూరు లోక్ అదాలత్ చైర్మన్ కె. రామ శ్రీనివాసరావు అన్నారు. కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో శనివారం జాతీయ మహిళా కమిషన్ , జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విధాన్‌సే సమాధాన్ మహిళా న్యాయ విజ్ఞాన సదస్సును మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తప్పక చదువుకోవాలన్నారు. చదువుకుంటేనే వారికి కొన్ని విషయాలపై అవగాహన చేసుకునేందుకు వీలు ఉంటుందన్నారు. సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే మహిళలు తప్పక చదువుకోవాలన్నారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్సులో వృద్ధులు అయిన మహిళలు ప్రయాణించే సమయంలో సీనియర్ సిటిజన్‌లైన వారికి టిక్కెట్‌లో 25 శాతం రాయితీ ఉంటుందన్నారు. ఇటువంటి విషయాలు అవగాహన చేసుకునేందుకు చదువు తప్పనిసరిగా అవసరమన్నారు. ముఖ్యంగా ఉచిత న్యాయ సేవ కోసం మండల లీగల్ సెల్ అథారిటీని సంప్రదించవచ్చన్నారు. కోవూరు సివిల్ జడ్జి పి. చైతన్య మాట్లాడుతూ మహిళల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వివిధ పథకాలపై వారు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, దీనిపై గ్రామాల్లో తల్లిదండ్రులకు బాల్య వివాహాలు చేస్తే వచ్చే నష్టాలపై వారిలో అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా ఆడ బిడ్డ పుట్టిన వెంటనే ప్రతి నెల పోస్టాఫీసులో పొదుపు చేసుకుంటే 18 సంవత్సరాలు దాటిన తర్వాత ఆ పాపకు కొంతమొత్తంలో నగదు పొందే అవకాశం ఉంటుందన్నారు. ఆడపిల్లలు పెరిగిన వయస్సులో వారికి మంచి వాతావరణాన్ని కల్పించేలా తల్లులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని , ఎవరైనా చిన్నారులను పనిలో పెట్టుకుంటే అటువంటి వారు చట రీత్యా శిక్షకు అర్హులవుతారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని 14 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులు బడిలో ఉండాలి తప్ప పనులకు వెళ్లరాదన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులకు అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహన కల్పిం చాలన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో పి. జ్యోతి , రిసోర్స్ పర్సన్‌లు కె. స్వరూప, ఎన్. ప్రశాంతి, లోక్ అదాలత్ సభ్యులు న్యాయవాది డి. రాంబాబులు పలు విషయాలపై అంగన్‌వాడీ మహిళలకు అవగాహన కల్పించారు.

## పీఎం కిసాన్ ఆవిష్కరణలో జిల్లా వ్యవసాయా ధికారిణి సత్యవాణి



**కోవూరు,అక్టోబర్5 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న రైతు భరోసా కేంద్రంలో మంగళవారం 18వ ఇన్‌స్టాల్‌మెంట్ విడుదల కార్యక్రమాన్ని పీఎం కిసాన్ నిధులు విడుదలకు సంబంధించి ప్రధానమంత్రి ప్రత్యక్ష ప్రసా రాన్ని ఎన్డీఏ కూటమి నేతలు, రైతులు స్వయంగా వీక్షించారు . ఈ టీవీ లైవ్ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు 17 విడతల పీఎం కిసాన్ నిధులు రైతుల ఖాతాలో జమ కావడం జరిగిందన్నారు. శనివారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ 18వ విడత నిధుల విడుదలకు శ్రీకారం చుట్టారన్నారు. కోవూరు వ్యవసాయ శ్శాఖ సబ్ డివిజన్‌కు సంబంధించి కోవూరు మండలంలో 1660 మంది రైతులకు 33.20 లక్షలు, కొడవలూరు మండలానికి సంబంధించి 2810 మంది రైతులకు 56.20 లక్షలు, విడవలూరు మండలానికి 2797 మంది రైతులకు 55.94 లక్షలు, బుచ్చి మండలం 2784 మంది రైతులకు 55.68 లక్షలు, సంగం మండలం 3315 మంది రైతులకు 66.30 లక్షల నిధులు విడుదల చేసేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. మొత్తం సబ్‌డివిజన్‌కు సంబంధించి 13366 మంది రైతులకు 2,67,32000 నిధులు విడుదల కావడం జరిగిందన్నారు.సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత,మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, ఎన్డీఏ కూటమి నేతలు, నాగేశ్వరరావు, సుబ్బారావు, రఘురామ్, నగేష్, రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఉన్నారు.

## రబీ సీజన్‌పై రైతులను అప్రమత్తంగా చేయాలి

**కోవూరు,అక్టోబర్5 ప్రభాతవార్త :** కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని రైతులకు రానున్న రబీ సీజన్‌కు సంబంధించి వారిలో అవగాహన కల్పించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో శనివారం సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన మండల వ్యవసాయాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రబీ సీజన్‌లో మండలాల వారీగా ఎంతమేర విస్తీర్ణంలో వరిసాగు చేపడతారు.. ఏయే రకాల విత్తనాలు రైతులు వేయనున్నారో అనే విషయాలపై సమగ్ర సమాచారాన్ని ప్రతి మండల వ్యవసాయాధికారి తమ దగ్గర ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా సాగు ఖర్చులు తగ్గించి దిగుబడులు పెంచేలా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. దీంతో పాటు సేంద్రియ వ్యవసాయం గురించి రైతులకు వివరించి వారిలో అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాలన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో ఈ నెల 10వ తేది లోగా ఈకేవైసీని నూరుశాతం పూర్తిచేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఈ క్రాప్‌కు సంబంధించి గత నెల 30వ తేది పూర్తికావడం జరిగిందని, దానికి సంబంధించి ఈక్రాప్ లిస్టులను ఈ నెల 15వ తేది నోటీసు బోర్డులో ఏర్పాటు చేసేలా సంబంధిత మండల వ్యవసాయాధికారులు తగు చొరవ తీసుకోవాలన్నారు. మండల వ్యవసాయాధికారులు ఇందిరావతి, శ్రీహరి,సురేంద్రరెడ్డి, , కృష్ణయ్య, వ్యవసాయ ల్యాబ్ ఏవో మేరీ కమల, తదితరులు ఉన్నారు.



## బాధ్యతగా విధులు నిర్వహించాలి

**కోవూరు,అక్టోబర్5 ప్రభాతవార్త :** కోవూరు ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల్లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏఈలు విధి నిర్వహణలో అంకిత భావం చూపుతూ బాధ్యతగా తమకు కేటాయించిన విధులు నిర్వ హించాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఎం. శ్రీనివాసులు అన్నారు. కోవూరులోని డీఈ కార్యాలయంలో శనివారం సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన ఏఈలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు మంచినీటి విలువపై అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా జలజీవన్ మిషన్ పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించిన పురోగతిపై ఈ సందర్భంగా ఆయన సమీక్షించారు. ఈకార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని ఏఈలు కృష్ణచైతన్య, జగదీష్, హరికృష్ణ, తదితరులు ఉన్నారు.



## సమాచార హక్కు చట్టంపై అవగాహన

**గుడ్లూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త** మండల కేంద్రమైన గుడ్లూరు వ్యవసాయాధికారి కార్యాలయం నందు మండల వ్యవసాయాధికారి బి.రవికుమార్ అధ్యక్షతన సమాచార హక్కు చట్టంపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి రవికుమార్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ముఖ్య ఉపయోగాలు, లక్ష్యాలు గురించి వివరించారు. ఈ చట్టం ద్వారా తమకు కావాలిసిన సమాచారం పొందాలని తెలియజేశారు.

**MBA & MCA CAT-B ADMISSIONS 2024-25**

**RAO'S INSTITUTE OF COMPUTER SCIENCE & MANAGEMENT STUDIES, NELLORE**
(A.P)(Approved by AICTE, & Affiliated to VSU)
Wed: raosinstitutions.com AP ICET Code: MCA (RAOS) MBA (RAOM) Email : raosmca@gmail.com

Eligible candidates for admission into 1st year MBA and MCA who have not taken admission in any college can attend Management Quota Admissions at 11.00 am on 07.10.2024 at the Institute premises with all original documents for filling up the vacant seats. Interested and Eligible candidates can approach the Admin Office / Principal Office.

Contact: 9848185705, 9848185703 PRINCIPAL

## పిఎం లైవ్ టెలికాస్టును వీక్షించిన కూటమి నేతలు

**చేజర్ల అక్టోబర్ 5 ప్రభాత వార్త** దేశప్రధానమంత్రి నరేంద్రమోడీ మహా రాష్ట్రం లో 18 వ విడత పిఎం కిసాన్ నిధులు రైతులు ఖాతాలలో జమ చేయనున్న నేపద్యంలో శనివారం చేజర్ల రైతుసేవా కేంద్రాలలో కూట మి నేతలు పీఎం లైవ్ టెలికాస్టును వీక్షించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సొసైటీ అద్యక్షులు బూదళ్ళ వీరరాఘవరెడ్డి,అల్లం పాటి పెంచలరెడ్డి, బిజెపినాయకులు లాలి వెంకటయ్య, రైతులు నేతలు,అధికారులు పాల్గొన్నారు.



## భూపతిరాజు శ్రీనివాసవర్మని కలిసిన బీజేపీ నాయకులు




**ఇందుకూరుపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త** బీజేపీ కేంద్ర భారీ పరిశ్రమల శాఖమాత్యులు భూపతిరాజు శ్రీనివాస వర్మని జిల్లా పార్టీ కార్యాయలంలో జరిగిన సభ్యత్వ నమోదు సమావేశంలో కలిసి బీజేపీ సీనియర్ నాయకులు మారుబోయిన శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కైలాస శ్రీనివాసులురెడ్డి, దువ్వూరు రాంమోహన్‌రెడ్డి, వాకాటి ప్రసాద్, మేనాటి రాంబాబు, తువ్వర రాంబాబు, నెల్లూరు వెంకటశేషయ్యలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

**నెల్లూరు అక్టోబర్5, ప్రభాత వార్త -వద్యం** నగరంలోని గాంధీ బొమ్మ, శివాజీ సెంటర్‌లోని స్థానిక బీజేపీ నాయకులు కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మకి ఘన స్వాగతం పలికారు. అనంతరం శివాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సభ్యత్వ నమోదు ఏర్పాటు చేసిన వేదిక వద్ద పలువురి చేత సభ్యత్వ నమోదు శ్రీనివాస వర్మ చేయించారు. అందరూ సభ్యత్వం చేసుకొని భారతీయ జనతా పార్టీకి సహాయ సహకారాలు అందించాలని బీజేపీ సభ్యత్వం తీసుకుంటే మీరు కూడా నరేంద్ర మోదీ యజ్ఞంలో మీరందూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు వాకాటి నారాయణరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నాపురెడ్డి దయాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, రాష్ట్ర సెల్స్ ఇన్‌ఛార్జీ సురేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్‌కుమార్ యాదవ్, ఆంజనేయరెడ్డి, నమామి గంగే కన్వీనర్ మిడతల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు గద్దం విజయ్‌కుమార్, యరబోలు రాజేష్, జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్‌కుమార్, దాసరి ప్రసాద్, పరశురాం, కరణం సుభాషిణి రంగరాజన్, అశోక్, హర్ష, మింగా కిరణ్, చంద్ర, సుధీర్, ముని, సురేష్, పిడుగు లోకేష్, గంటా విజయశ్రీ, యాకసిరి పని రాజు, స్థానిక మండల అధ్యక్షులు మారం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఆశా వర్కర్‌కి న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగిస్తాం బెదిరింపులకు భయపడేది లేదు



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 5, ప్రభాతవార్త** అక్రమంగా తొలగించిన ఆశా వర్కర్‌ని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగుతున్న రిలే దీక్షలు రెండో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆశా వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె. విజయలక్ష్మి, దుగ్గిరాల అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ అక్రమంగా తొలగించిన రావులకొల్లు ఆశ వర్కర్‌ని విధుల్లోకి తీసుకోవాలని పోరాటం చేస్తుంటే డిఎం అండ్ హెచ్‌ఓ, కొంతమంది వైద్యాధికారులు ఆశా వర్కర్లను భయభ్రాంతులకు గురి చేస్తూ బెదిరించడం సమంజసం కాదు. రాజకీయ నాయకులు, అధికార పార్టీ నాయకులు చెప్పిన విధంగా నడుచుకోవడం మంచి పద్ధతి కాదు. అధికార పార్టీ సర్పంచి చెప్పినట్లు నడుచుకోవడం ఒక జిల్లా అధికారిగా తన అధికారాన్ని దుర్వినియోగం చేయడమే ఆశా వర్కర్లను బయభ్రాంతులకు గురి చేస్తే పోరాటం ఆగిపోతుంది. అనుకుంటే పొరపాటే. మీరు ఎన్ని నోటీసులు ఇచ్చిన ఆశా వర్కర్స్‌ను భయభ్రాంతులకు గురిచేసిన ,అక్రమంగా తొలగించిన ఆశ వర్కర్‌కి న్యాయం జరిగేంత వరకు మా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికార పార్టీ మంత్రులు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఒక దళిత మహిళకు అన్యాయం చేయడం కూటమి ప్రభుత్వానికి మంచిది కాదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కారం చేస్తారని ఆశిస్తే,ఈ రకంగా ఉన్న ఉద్యోగాలను తొలగించి స్కిం వర్కర్స్‌కి పని భద్రత లేకుండా చేయడం దారుణం. వెంటనే విజయమ్మను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ చేస్తున్న పోరాటానికి సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టివి ప్రసాద్, కె. అజయ్ కుమార్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు మధుసూధనమ్మ, భాగ్యమ్మ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా, నగర కార్యదర్శి ఎస్‌కె రెహనా బేగం, కామాక్షమ్మ, సిఐటియు నాయకులు అల్లాడి గోపాల్, కె. పెంచల నరసయ్య, రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఏల్చూరి వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే కాకర్ల

**వింజమూరు, అక్టోబర్5 ప్రభాతవార్త:** వింజమూరులోని ప్రముఖ వ్యాపారవేత్త ఏల్చూరి నతీష్‌కుమార్-లక్ష్మీతులసి దంపతుల కుమార్తె నిత్యసారిక వివాహ వేడుకకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్-ప్రవీణ దంపతులు పాల్గొని నూతన వధూవరులైన కృష్ణచైతన్య- నిత్యసారికలను ఆశీర్వదించారు. పట్టణంలోని ఎస్‌వికన్వెన్షన్ హాల్లో జరిగిన వివాహ కార్యక్రమానికి ఎమ్మెల్యే దంపతులు హాజరై వధూవరులను ఆశీర్వ దించారు. ఈకార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, టిడిపి నాయకులు, వైసిపి నాయకులు , ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



## అన్నపూర్ణాదేవి అలంకారంలో నాగవరపమ్మ



కోవూరు, అక్టోబరు 17 ప్రభాతవార్త : కోవూరులో వెలసియున్న గ్రామదేవత నాగవరపమ్మ దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం ప్రాత:కాలమునే ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజల్ని ఘనంగా నిర్వహించారు.మంగళవారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణదేవి అలంకారం లో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక కన్యకా పరమేశ్వరి దేవస్థానం నుంచి ఆర్యవైశ్యులు సాంప్రదాయబద్దంగా కన్నుల పండుగగా ఊరేగింపు నిర్వహించారు. ఈ ఉత్సవాల్ని పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. మేళతాళాలు మంగళవాయిద్యాలతో అమ్మవారికి కుంకుమార్చనలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎస్.రమేష్‌బాబు, సత్యనారాయణ, ఎం.రమేష్‌బాబు అనిల్, రాజగోపాల్, సత్యనారాయణ, నరసింహారావు , పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ ధర్మకర్తలు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, ప్రసాద్ భక్తులు ఉన్నారు.
















## ధరఖాస్తులు పరిశీలించిన డిప్యూటి కమీషనర్



బుచ్చి, అక్టోబర్ 5 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ లో నూతన మద్యం పాలసీకి సంబంధించి ధరఖాస్తులు స్వీకరణా కార్యక్రమాన్ని ప్రొహిబిషన్ , ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ టి.శ్రీనివాసరావు పరిశీలించారు. ధరఖాస్తు దారులతో నూతన పాలసీ గురించి వారి అభిప్రాయాలను తీసుకుని అనంతరం సిఐ కె.పి కిషోర్‌కి సూచనలు ఇచ్చారు.

## ఆర్‌డిఓని కలిసి శుభాకాంక్షలు తెలిపిన తహసిల్దారు



చేజర్ల అక్టోబర్ 5 ప్రభాతవార్త ఆత్మకూరు నూతన రెవిన్యూ డివిజనల్ అధికారి బైరెడ్డి పావని శనివారం రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి తహసీల్దారు మస్తాన్ ఆమెను పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలో ఉన్న రెవిన్యూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆర్‌డిఓ తహసిల్దారుకు సూచించారు.

## కేంద్ర భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి వర్మను సత్కరించిన జనసేన నేతలు



నెల్లూరు,అక్టోబరు5 ప్రభాత వార్త-విద్య నెల్లూరు నగరానికి విచ్చేసిన కేంద్ర భారీ పరిశ్రమలు,ఉక్కుశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మను శనివారం జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, కోర్ కమిటీసభ్యులు గునుకుల కిషోర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కేంద్ర మంత్రిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతూ బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డితో కలిసి కేంద్ర సహాయ మంత్రిని కలిసి సత్కరించటం జరిగిందన్నారు. జిల్లాకు మంచి ప్రాజెక్టులు మంజూరు చేయ్యాలని, ఆయనను కోరటం జరిగిందన్నారు. జనసేన నాయకులు ప్రశాంత్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పార్వతమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన శ్రీనివాసవర్మ



నెల్లూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త-వైద్యం కేంద్ర భారీ పరిశ్రమల, ఉక్కు సహాయ శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ శనివారం నెల్లూరు నగర పర్యటనలో భాగంగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు శనివారం నగరంలోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న మాగుంట సుబ్బరామిరెడ్డి నివాసంలో దివంగత మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాగుంట పార్వతమ్మ కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాకాటి నారాయణరెడ్డి, బీజేపీ జాతీయ కిషన్ మోర్చా ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, బీజేపీ మోర్చాల రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుట్టేటి సురేందర్‌రెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, చిలక ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిగా ఎన్. శ్రీనివాసరావు



కోవూరు,అక్టోబర్ 5 ప్రభాతవార్త : కోవూరు మేజర్ పంచాయతీ కార్యదర్శిగా రాపూరు నుంచి బదిలీ అయి వచ్చిన ఎన్. శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న శివకుమార్, వింజమూరుకు బదిలీ కావడంతో రాపూరు నుంచి వచ్చిన శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపటారు. మాట్లాడుతూ కోవూరులో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిపెడతానని, ఇందుకు ప్రజలు కూడా సహకరించాలన్నారు.

## సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపిన రవిచంద్ర



నెల్లూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త-వైద్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్‌గా శనివారం బాధ్యతలు స్వీకరించిన దామచర్ల సత్యనారాయణని మంగళగిరిలోని సత్యనారాయణ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రక్తభీజవధ అలంకారంలో జొన్నవాడ కామాక్షితాయి



బుచ్చి అక్టోబర్ 5 ప్రభాతవార్త శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో కామాక్షితాయి రక్తభీజ వధ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని గజమాలలతో అలంకరించారు. కార్యక్రమాలను ఆలయ ఇఒ ఆర్యభూమి శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు.

## కావలి బృందావనంలో చిన్నశేషవాహన, హంసవాహన ఉత్సవాలు



కావలి, అక్టోబర్ 5 ప్రభాతవార్త కావలి బృందావనం హౌసింగ్ కాలనీలో వేంచేసిఉన్న శ్రీ వేంకటేశ్వ రాస్వామివార్ల దేవస్థానంలో నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం చిన్నశేషవాహన ఉత్సవం, మధ్యాహ్నం స్నపన తిరుమంజనం, రాత్రి హంసవాహన ఉత్సవంలు వైభవంగా జరిగాయి. బృందావనం హౌసింగ్ కాలనివాసులు, భక్తులు పాల్గొని ఉత్సవాల వేడుకలను తిలకించి పులకించారు. బృందావనం హౌసింగ్ కాలని వ్యవస్థాపక అద్యక్షులు శ్రీరామాల్యాద్రి, ఉపాద్యక్షులు రాజా వెంకటరమణయ్య, కార్యదర్శి జలదంకి వెంకటేశ్వర్లు, ట్రెజరర్ ఐవి.సుబ్బారావు, బచ్చు ఏడుకొండలరావు, అమరా నాగేశ్వంరావులు భక్తులు సౌకర్యాలు కల్పించారు.

## కావలి శివాలయంలో అన్నపూర్ణదేవి అలంకారం



కావలి, అక్టోబర్ 5 ప్రభాతవార్త కావలి శ్రీ దుర్గాభ్రమరాంబ మల్లేశ్వరస్వామి (కావలి శివాలయం) ఆలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం అన్నపూర్ణదేవి అలంకారాన్ని ఆలయ అనువంశిక అర్చకులు ఎఆర్ శశిధర్ గురుకుల్ చేశారు. ఉదయం నుంచి అభిషేకార్చనలు, సాయంత్రం నవకలశార్చన, బాలాజపం, నవవర్ణార్చన, అన్నపూర్ణ హోమం, బలిహరణ, దేవి ఆలయ ఉత్సవాలు వైభవంగా జరిగాయి. కాకుమాను ఆంజనేయ దీక్షితులు యాజ్ఞికముగా వ్యవహరించారు. భక్తులకు సౌకర్యాలు కల్పించారు. భక్తులు ఈ అలంకారాన్ని దర్శించుకుని తరించారు.

## సీఐను సత్కరించిన వైసీపీ నేతలు



కోవూరు, అక్టోబరు 5 ప్రభాతవార్త : కోవూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వి. సుధాకర్‌రెడ్డిని శనివారం కోవూరు వైసీపీ నేతలువైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, పడుగుపాడు సొసైటీ మాజీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ హరిప్రసాద్‌రెడల్డి, శాలువా, పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభినందించారు.. వైసీపీ నేతలు ఉన్నారు.

## ఆర్డీవోను పుష్పగుచ్ఛంతో అభినందించిన కోవూరు తహసీల్దార్



కోవూరు,అక్టోబర్5 ప్రభాతవార్త : నెల్లూరు ఆర్డీవోగా శనివారం బాధ్యతలు స్వీకరించిన నా గ సంతోష్ అనూషను కోవూరు తహసీల్దార్ నిర్మలానంద బాబా పుష్పగుచ్ఛంతో కలిసి అభినందించారు.

## అదాని పాఠశాలలో ఘనంగా దసరా ఉత్సవాలు



ముత్తుకూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త అదాని వరల్డ్ స్కూల్‌లో దసరా ఉత్సవాలు ముందుగానే మొదలైనాయి. శనివారం దసరా ముందస్తు వేడుకల్లో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరియాల మాట్లాడుతూ చెడును పారద్రోలి మంచిని ఆహ్వానించాలని అందరు సుఖంగా సంతోషంగా ఉండాలని మంచి ఆలోచనలను కలిగి ఉండాలని అప్పుడే మంచిగా సమాజంలో రాణించబడుతామని తెలిపారు. విద్యార్థి దశ నుండే మంచిని అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఈ వేడుకల్లో పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని నృత్యాలు చేశారు. విద్యార్థులు వారి ఉపన్యాసాలతో దసరా ప్రాముఖ్యతను తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరియాల రావణాసుర సంహారణాన్ని గుర్తు చేస్తూ రావణాసురుని బొమ్మని దహించి కీడుని పారద్రోలి మంచికి ఆహ్వానం పలికారు. అలాగే అమ్మవారి నవరాత్రులు గురించి తెలుపుతూ అమ్మవారి అవతరాల ద్వారా చాలా విషయాలలో ఎలా మెలగాలో నేర్చుకోవచ్చని ప్రతి విద్యార్థిలో ధైర్యంతో విజయాన్ని, సమయస్ఫూర్తితో ఆపదలో గెలుపుని ఎలా గెలవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ హెడ్ రాబిన్, కోఆర్డినేటర్లు ఉష, సుమన్, దేవకి, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు, సహోపాధ్యాయ బృందానికి తల్లిదండ్రులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## ధనలక్ష్మి అలంకారంలో అన్నపూర్ణాదేవి



వింజమూరు, అక్టోబర్5ప్రభాతవార్త: వింజమూరులోని శ్రీగంగా అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నపూర్ణాదేవి ధనలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉభకర్తలుగా గంగిశెట్టి రామసుబ్బయ్య ఉభయకర్తలు తన్నీరు కష్టయ్య,ధర్మపత్ని ,రామసుబ్బులు,సోమిశెట్టి సుమన్ ధర్మపత్ని స్నేహ కుటుంబ సభ్యులు శివాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం మేళతాళాలతో , బాణాసంచా మోతల మధ్య అమ్మవారికి ఉభయం తెచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దామచర్ల సత్య, నూకసానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



కందుకూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దామచర్ల సత్యకి విజయవాడలోని వారి ఛాంబర్‌లో శుభాకాంక్షలు, ప్రత్యేక అభినందనలు తెలిపిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ నూకసాని బాలాజీకి విజయవాడలోని వారి ఛాంబర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు. వలేటివారిపాలెం, మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నేరోశయ్య,కందుకూరు పట్టణ టీడీపీమాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, అల్లం వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మత్స్య సంపద వినియోగాన్ని పెంచాలి కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ



నెల్లూరు రూరల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త దైవందిన ఆహారపు అలవాట్లలో మత్స్య సంపద వినియోగాన్ని గణనీయంగా పెంచాల్సిన ఆవశ్యకత చాలా ఉందని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. శనివారం నెల్లూరు విఆర్‌సి గ్రౌండ్స్‌లో జాతీయ మత్స్య అభివృద్ధి సంస్థ, మత్స్యకార సంక్షేమ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ రాష్ట్ర ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ప్రారంభించారు. ముందుగా పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తిన కార్తీక్, మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోలయ్య వెంట రాగా మత్స్య నారాయణ స్వామి చిత్రపటానికి పూలమాలలతో గౌరవించిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వివిధ మత్స్యకార ఉత్పత్తుల స్టాల్స్‌ను పరిశీలించి వారితో ఆప్యాయంగా మాట్లాడారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ అనేక వ్యాధులకు విరుగుడుగా ఆహారపు అలవాట్లలో చేపలు, రొయ్యలు తదితర సముద్ర ఉత్పత్తులను ఉపయోగించాలని వైద్యులు సైతం సలహాలిస్తున్నారన్నారు.ముఖ్యంగా అల్జీమర్స్, పార్కిన్ సన్స్ వంటి దీరఘకాల వ్యాధుల భారిన పడకుండా ఉండాలంటే తప్పనిసరిగా చేపలు తినాలన్నారు. జ్ఞాపక శక్తి పెంపొందేందుకు ఆహారంలో చేపలు తప్పనిసరన్నారు. అందుకోసమే మత్స్య సంపద వినియోగాన్ని పెంచుటకు ఇటువంటి ఫుడ్ ఫెస్టివల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకాన్ని తీసుకువచ్చి, కోట్లాది రూపాయల నిధులను కేటాయించి మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్నామన్నారు. అలాగే ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంలో కూడా మత్స్యకారులను చేర్చడం జరిగిందన్నారు. అదే విధంగా సముద్ర తీర ప్రాంతంలో తమిళనాడుకు చెందిన కడలూరు మత్స్యకారులు మరబోట్లు వినియోగించి మత్స్య సంపదను దోచుకుంటున్న విషయాన్ని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తన దృష్టికి తెచ్చారని, ఈ విషయాన్ని కేంద్రంలోని సంబంధిత శాఖల మంత్రుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం టౌన్ హాలు ఏర్పాటు చేసిన సమావేశాన్ని కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య యోజన పథకం కింద లక్షలాది కోట్ల రూపాయిలు రాష్ట్రాలకు అందించడం జరుగుతుందన్నారు. మత్స్యకారులకు రాయితీలు ఇచ్చి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందన్నారు. రాష్ట్రంలో పోర్టులు, జెట్టిలు, ఫిష్ లాండ్స్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. మత్స్య కారులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో ప్రజలకు చేపల వాడకం, దాని వల్ల కలిగే ప్రయోజనాల మీద పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కృష్ణపట్నం పోర్టుకు కంటైనర్లు ఆపడం వల్ల వెయ్యి కోట్లు ఆదాయం ప్రభుత్వానికి నష్టం జరిగిందని అలాగే పది వేల మందికి ఉద్యోగ అవకాశాలు కోల్పోయారని ఆయన అన్నారు. తమిళనాడు కడలూరు నుండి మత్స్యకారులు వేటకు ఈ ప్రాంతానికి రావడం వల్ల మత్స్యకారులు మధ్య గొడవలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితులు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నెల్లూరులో ఓడరేవును ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, బిజేపి పార్టీ ప్రతినిదులు సురేష్ రెడ్డి, వంశీధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కేతం రెడ్డి వినోద్ రెడ్డి, మత్స్యకార సంఘాల నాయకులు పోలయ్య, మత్స్యశాఖ జేడి నాగేశ్వర రావు, అసిస్టెంట్ డైరెక్టర్లు రంగనాథ్, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాళీ అలంకారంలో కన్యకా పరమేశ్వరి



కోవూరు, అక్టోబరు 17 ప్రభాతవార్త : కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారి శరన్నవరాత్రులు సాంప్రదాయబద్ధంగా సాగుతున్నాయి. శనివారం అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు అవధానం నందకిషోర్ స్వామి మాన్యాసపూరక రుద్రాభిషేకం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులచే ఆలయ ప్రాంగణంలో లలితా సహస్రనామ పారాయణం ఘనంగా నిర్వహించారు. అమ్మవారు మంగళవారం కాళీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన గ్రంధి శేషయ్య శెట్టి, ఆదెమ్మ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఎస్ రమేష్‌బాబు, అనిల్‌కుమార్, నవీన్, మెంటా రమేష్, భక్తులు ఉన్నారు.

## శ్రీలలితాదేవి అలంకారంలో రాజరాజేశ్వరి



కోవూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త : కోవూరులోని పాటూరు రోడ్డులో వెలసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు ఘంగా సాగుతున్నాయి. శనివారం ప్రాత:కాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు గూడలి మనోహర్ శర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, లలితా సహస్రనామ పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దివంగత రమణారెడ్డి జ్ఞాపకార్థం వారి సతీమణి శారదమ్మ, కుటుంబ సభ్యులు వ్యవహ రించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు ఆలూరు శ్రీనివాసులురెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ స్వరూప్‌కుమార్ రెడ్డి, భక్తులు ఉన్నారు.

## రోడ్డు రన్నర్ వాహనం ప్రారంభించిన నారాయణ



నెల్లూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త-వైద్యం అధునాతన సాంకేతికతను ఉపయోగించి రహదారుల నిర్వాహణకు రోడ్డురన్నర్ వాహనం ద్వారా అంచనాలు వేయడం జరుగుతుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని ముత్తుకూరు గేటు వద్ద శనివారం రోడ్ల నిర్వాహణ కోసం ప్రత్యేకంగా సెన్సార్ ద్వారా పని చేసే రోడ్డు రన్నర్ వాహనాన్ని మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. రోడ్డు రన్నర్ వాహనం పని చేసే విధానాన్ని నిర్వాహకులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అనంతరం ఆ ప్రాంతంలో ఉన్న వ్యాపారులు, వాహనదారులతో మంత్రి నారాయణ ఎంతో ఆప్యాయంగా మాట్లాడారు. వారి సమస్యలు తెలుసుకుని అక్కడే ఉన్న అధికారులను పరిష్కరించాలని ఆదేశించారు. ఈసందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ నెల్లూరును సుందరమైన నగరంగా తీర్చిదిద్దుకునే క్రమంలో భాగంగానే అధునాతన సాంకేతికతను వినియోగించి రోడ్డు రన్నర్ వాహనాన్ని తీసుకున్నట్లు చెప్పారు. దీని ద్వారా రోడ్లలో ఏర్పడిన గుతంలను గుర్తించడంతో పాటు ఎలా వర్క్ చేయాలో ఏ మేరకు ముడిసరుకును వినియోగించుకోవాలో తెలుస్తుందన్నారు. గతంలో అయితే ఇంజనీర్లు అంచనా వేసి పనులు చేపట్టేవారని, అయితే ప్రస్తుతం ఇలాంటి అధునాతన సాంకేతికతతో రూపొందించిన వాహనాల వల్ల త్వరగా పనులు పూర్తయ్యే అవకాశం ఉందని, తద్వారా ప్రజలు కోరుకున్న నగరాన్ని మనమనందరం చూసే రోజులు దగ్గరలో ఉన్నాయని మంత్రి తెలిపారు. రోడ్డు రన్నర్ ద్వారా ఇచ్చిన రిపోర్టును బేరీజు చేసుకుని కమీషనర్‌కు అందిన రిపోర్టు ప్రకారం టెండర్లు పిలిచి త్వరలో పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజలంతా కాస్తంతా సమయం ఇస్తే అన్ని పనులు పూర్తి చేసి కూటమి ప్రభుత్వ పనితీరును చూపిస్తామని తెలిపారు. తాను మంత్రిని అయినప్పటికి ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తినని, ఎవరెవ్వరో ఏదో చెబితే అది తాను పట్టించుకోనని, ప్రజా సంక్షేమం, పట్టణాభివృద్దే తన ధ్యేయమన్నారు. అదే విధంగా క్లీన్ పోస్టర్ సిటీని తీర్చిదిద్దాలని కమీషనర్‌ను ఆదేశించారు. నగరంలో ఎక్కడ కూడా పోస్టర్లు, ఫ్లెక్సీలు లేకుండా చూడాలన్నారు. ఒక వేళ ఏదైనా సందర్భంలో పోస్టర్లు, పెక్సీలు ఏర్పాటు చేస్తే 48 గంటల్లోపు వాటిని తొగించాలని సూచించారు. పోస్టర్లు సిటీ ఎంతో అందంగా ఉంటుందని ఇందుకు కూడా ప్రజలు సహకరించాలని మంత్రి నారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ సూర్యతేజ, రోడ్డు రన్నర్ వాహన ఇంజనీర్లు, టీడీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.5లక్షలు లోకేష్‌కి అందించిన అమైరా



నెల్లూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త-వైద్యం తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మాజీ మంత్రి సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మనువరాలు అయిన అమైరా పుట్టిన రోజు సందర్భంగా శనివారం విజయవాడలోని ఉండవల్లిలో ఉన్న రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ మంత్రి నారా లోకేష్ నివాసంలో ఆయనకి రూ.5లక్షలుని సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, శృతిరెడ్డి, అమైరా, రణదేవ్ రెడ్డిలు విజయవాడ వరద బాధితుల సహాయార్థం చెక్కుని అందజేశారు.ఈ తరుణంలో నారా లోకేష్ అమైరాకు పుట్టిన రోజు శుభా కాంక్షలు తెలియజేయడంతో పాటు వరద బాధితుల కోసం రూ.5లక్షలు అంద జేయడంపై అభినందించారు.

## అన్నపూర్ణాదేవి అలంకారంలో శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ



**సీతారామపురం అక్టోబర్ 5 ప్రభాతవార్త** విజయదశిమి ,నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం సీతారామపురంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలోభక్తులకు దర్శనమిచ్చారు. ప్రతి రోజు వివిధ రూపాలలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తుందని భక్తులందరు దేవాలయంకి వచ్చి అమ్మవారిని దర్శించుకోవాలని ఆలయ కమీటి సభ్యులు పేర్కున్నారు.

## గాయిత్రి అలంకరణలో శ్రీకలువాయమ్మ



**కలువాయి అక్టోబర్ 5 ప్రభాతవార్త** కలువాయి గ్రామదేవత శ్రీకలువాయమ్మ అమ్మవారు గాయిత్రి దేవి అలంకరణలో భకులకు దర్శనమిచ్చారు. దేవిశరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మూడో రోజు అయిన శనివారం ఉభయకర్తల ఆద్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి.మద్యహ్నం దేవస్ధానం నందు పెద్దఎత్తున అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. సాయింత్రం అమ్మవారి ఆలయ వీధులలో రధోత్సవంపై అమ్మవారి ఉత్సవం నిర్వహించారు. ఈకా ర్యక్రమానికి ఉభయకర్తలుగా చల్లా రత్నయ్య, ధనమ్మ దంపతులు వారి కుటుంబసభ్యులు వ్యవహారించారు.

## ఖరీఫ్ వరి పంటలో ఈ పంటపై క్షేత్ర పరిశీలన



**ఇందుకూరుపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త** 2024 ఖరీఫ్ సీజన్లో ఇందుకూరుపేట వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు వేసిన పంట వివరాలు, రైతుల వివరాలును ఈ పంట యాప్‌లో నమోదు చేయడం జరిగింది. వ్యవసాయ శాఖ కమీషనరేట్ వారు కొంత మంది రైతుల పొలాల సర్వే నెంబర్లను సూపర్ చెక్ కోసం ఇవ్వడం జరుగుతుంది. వ్యవసాయ శాఖ సిబ్బంది నమోదు చేసిన సర్వే నెంబర్లలో పొలం వేసి ఉన్నారా లేక వేరే ఇతర పంటలు ఉన్నాయని చెక్ చేసి నివేదికను ప్రభుత్వానికి పంపించడం సూపర్‌చెక్ ముఖ్యఉద్దేశం అని వివరించారు. ఇందుకూరుపేట వ్యవసాయ సంచాలకులు ఏ.రాజ్ కుమార్ ఈ సూపర్ చెక్ నిర్వహణలో భాగంగా ఇందుకూరుపేట బిట్-1 కొత్తూరు, పున్నూరు, పల్లిపాడు, గంగపట్నం, మైపాడు గ్రామాల్లో రైతుల పొలాలను క్షేత్ర స్థాయిలో సూపర్ చెక్ నిర్వహించడం జరిగింది. ఈ పంటలో నమోదైన రైతులకు మాత్రమే ఉచిత భీమా వర్తిస్తుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అంకమ్మతల్లి అమ్మవారికి వైభవంగా అభిషేకం, పల్లకి సేవ



**కందుకూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త** కందుకూరు గ్రామదేవత ఆదిపరాశక్తి శ్రీశ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మూడో రోజు శుక్రవారం అంకమ్మ తల్లి అమ్మవారికి ఉదయం అమ్మవారికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో వైభవంగా అబిషేకం నిర్వహించారు. అమ్మవారిని కన్నుల పండుగగా అలంకరించి, అమ్మవారి అష్టోత్తరం కుంకమ పూజ నిర్వహించారు. ఉభయ దాతలుగా నవ్వులూరి సుధీర్ ధర్మపత్ని ప్రమీల, కట్టా వీరాంజనేయులు ధర్మపత్ని విజయలక్ష్మి అమ్మవారి సేవలో పాల్గొన్నారు. సాయంత్రం వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. అమ్మవారి పల్లకి సేవ ముందు మంగళవాయిద్యాలు శ్రీ సరస్వతి నిలయం నటరాజనాట్య మండలి వారిచే కోలాటం, పడమటి బలిజపాలెం వారిచే కోలాటం భక్తులను ఆకట్టుకుంది. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కృష్ణవేణి, భక్తులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త కందుకూరు పట్టణంలోని శ్రీవెంగమాంబ కళ్యాణ మండపంలో మాదాలమల్లిఖార్జున, సులోచన, కుమార్తె లక్ష్మీ పావని, నవీన్ కుమార్ వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు. కందుకూరు మండలం కోవూరు గ్రామంలో గుంటూరు సుబ్బారావు, రాజమ్మ కుమారుడు రాజేష్, వెంకట సౌమ్య వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు.

## వెంకయ్యస్వామికి పూజలు



**విడవలూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త** విడవలూరు పశు వైద్యశాల ఆవరణం గుడ్లూరు శ్రీనివాసులు నివాసంలో వెలసియున్న వెంకయ్య స్వామికి శనివారం పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఉదయం అభిషేకం, పూలంగి సేవ కార్యక్రమాలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, భక్త భజన మండలి వారిచే భక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా ఆలయ వ్యవస్థాపకులు వ్యవహరించారు.

## అన్నపూర్ణాదేవి వేడుకలు



**విడవలూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త** గ్రామ దేవత అంకమ్మ తల్లికి విజయదశమి వేడుకల్లో భాగంగా శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు అభిషేకాలు అర్చనలు నైవేధ్యాలు అత్యంత వైభవంగా అమ్మవారికి జరిపారు. భక్తులకు అమ్మవారు అన్నపూర్ణాదేవి రూపంలో దర్శనమిచ్చారు. అనంతరం అమ్మవారికి పల్లకి సేవ చేసి ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా మెట్టు వెంక రెడ్డి, హేమలత, అడపాల సీతారం రెడ్డి, రాజేశ్వరమ్మ, పెనుబోగు మల్లికార్జున్ రెడ్డి, శ్రావణి, మాదాల సీతారామయ్య, భవనమ్మ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొర్నగిరి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రఘంట అలంకారంలో శ్రీ మానసాదేవి




వరికుంటపాడు,అక్టోబర్ 5,ప్రభాతవార్త : ధైర్యానికీ,శక్తికి,తేజస్సుకు ప్రతీకగా నిలిచే నవదుర్గల్లో మూడవ అవతారం అయిన చంద్రఘంటా దేవిగా శ్రీ మానసాదేవి అమ్మవారు భక్తులచే ప్రత్యేక పూజలందు కుంది.శనివారం మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో చల్లా వంశస్థుల కుల దైవం శ్రీ మానసాదేవి అమ్మవారు నవరాత్రి పూజల్లో చంద్రఘంటా దేవి అలంకారంలో అలంకరించి ,పూజలు నిర్వ విాంచారు. చంద్రఘంటా అలంకారంలో ఉన్న అమ్మవారిని తేజస్సుతో పూజించిన వారికి తాము చేసిన పాపాలు,ఈతిభాధలు,రోగాలు,మానసీక రుగ్మతలు భూత భయాలను దూరం చేసుందనే నమ్మకంతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయాన్ని నిర్వాహకులు వివిధ రకాల పుష్పాలతో,విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## రెండో రోజు గాయత్రిమాత రూపంలో అమ్మవారు



**గుడ్లూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త** నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గుడ్లూరు మెయిన్ బజార్‌లో ఉన్న రామాలయంలో ఆర్యవైశ్యుల కులదేవత వాసవి మాత, లలితా అమ్మవార్లకు రెండో రోజు గాయత్రి మాత రూపంగా భావించి కరెన్సీ నోట్ల మాలతో అలంకరించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. రెండో రోజు ఉభయ దాతలుగా చలువాది సుబ్బారావు, రంజిత, వాయుగండ్ల లక్ష్మీనారాయణ, సుదర్శి ప్రియ దంపతులు పూజలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల వాసవి సిస్టర్స్, ఆర్యవైశ్య సోదరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూకసానికి శుభాకాంక్షలు నేతలు



**కందుకూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త** ఏపీ టూరిజం డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ నూకసాని బాలాజీకి విజయవాడలోని వారి ఛాంబర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ, స్కందపురి ఎన్టీఆర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు. ఏపీ రాష్ట్ర మారిటైం బోర్డు కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దామచర్ల సత్యకి మంగళగిరిలోని రాయల్ కన్వర్షన్ హాల్‌లో శుభాకాంక్షలు, ప్రత్యేక అభినందనలు తెలిపిన షేక్ రఫీ, రాష్ట్ర అధికార ప్రతినిధి స్కందపురి ఎన్టీఆర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఇరువురు నాయకులను కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేసి వారికి ఎల్లప్పుడూ ఆ దేవుడు ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. వారి వారి శాఖలో వారు మంచి అభివృద్ధి సాధించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## మహిమాన్వితుడు మాలకొండస్వామి -సీఐ వెంకటేశ్వరావు



వలేటివారిపాలెం అక్టోబరు 5, ప్రభాతవార్త మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి మహిమాన్వితుడని కందుకూరు సర్కిల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు.శనివారం ఆయన కుటుంబ సమేతంగా మాలకొండ వచ్చారు. స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయపూజారి గౌరీ వీరిచే అష్టోత్తర పూజలు చేయించారు. దర్శనానంతరం ఆయన తనను కలిసిన పాత్రికేయులతో మాట్లాడుతూ మాలకొండ స్వామి గొప్ప మహిమ గలవారన్నారు. వా రంలో ఒక శనివారమే మానవులకు పూజా కార్యక్రమాలు జరగడం ఇక్కడి ప్రత్యేకత అన్నారు. మిగిలిన ఆరు రోజులు మునులు, రుషులు,దేవతలకు కేటాయించినట్లు స్థలపురాణం చెప్తుందన్నారు.ఎంతో మంది ప్రముఖులు స్వామివారిని భక్తి శ్రద్దలతో పూజించి పునీతులయినట్లు తెలిపారు. చిత్తశుద్ధి,అంకితభావంతో పూజిస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు.భక్తులంతా ఆదిశగా నిర్వహించాలని సూచించారు. ఆయన సతీమణితోపాటు కుమార్తె,కుమారుడు ఉన్నారు.

## శ్రీ లలితాత్రిపుర సుందరిగా బద్రకాళీఅమ్మవారు



**కలిగిరి, అక్టోబర్05, ప్రభాతవార్త;** తెల్లపాడులో వెసిన శ్రీ బద్రకాళీ అమ్మవారు బక్తులకు ముడవ రోజైన శనివారం శ్రీ లలితా త్రిపుర సుందరి రూపంలో బక్తులకు దర్శనమిచ్చారు . అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పన్నీరు. పసుపుకుంకుమ అనేకరకాల ఫలాలతో అబిక్షేకాలు చేశారు.అనంతరం అమ్మవారికి విశేషకుంకమార్చన చేయగా బక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం తీర్ద ప్రసాదాలు అందజేశారు.దశరా శరన్నవరాత్రు లు కలిగిరి మండలంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. కలిగిరిలోని శ్రీ పర్వత వర్దినీ సమేతశ్రీ రామలింగేశ్వర దేవస్థానములో పర్వత వర్దినీ దేవి మూడవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరి రూపంలో బక్తులకు దర్శన బాగ్యం కల్పించారు. అదేవిదంగా నాగసముద్రం శ్రీ నాగమల్లీశ్వరాలయంలో సైతం దశరా మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.

## కోనలో ధాన్యలక్ష్మీ దేవి గా ఆదిలక్ష్మీ దేవి



పెంచలకోన(రాపూరు),అక్టోబరు5ప్రభాతవార్త ప్రము ఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి పట్టమహిషి శ్రీ ఆది లక్ష్మీ అమ్మవారికి నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్స వాలలో బాగంగా మూడవ రోజైన శనివారం ఆది లక్ష్మీ అమ్మవారికిధాన్యలక్ష్మీ దేవి అలంకారం నిర్వ హించారు. ఇందులో బాగంగా ఉదయం అమ్మవారి మూలమూర్తికి వస్త్రసమర్పణ,పుష్పాలంకరణ నిర్వహించారు.ఉదయం 10 గంటలకు అమ్మవారికి పాలు,పెరుగు,తేనే.నెయ్యి,పంచదాలతో పాటు, పలు రకాలైన పండ్ల రసాలు,సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం(అభిషేకం),నిర్వహించారు. తదుపరి అమ్మ వారికి ధాన్య లక్ష్మీ దేవి అలంకారం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి మూలమూర్తికి పూలాంగి సేవనిర్వహించారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి అమ్మవారికిప్రాకారోత్సవం నిర్వహించారు. ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి పర్యవేక్షణలో,ఆలయ ప్రధానార్చకులుగుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వాముల ఆధ్వర్యంలో అమ్మవారికి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ధాన్యలక్ష్మీ అలంకారంలోనిఆధిలక్ష్మీ అమ్మవారిని దర్శించుకోని తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ సహాయకుడుపాలవల్లి లక్ష్మీ నారాయణ, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి,వర్ధన్ స్వామి, నాగరాజుస్వామి,ఆలయ వేదపండితులు పాల్గోన్నారు.ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా గోనుపల్లి గ్రామానికి చెందినసరుపూరు ప్రసాద్ నాయుడు,మాలతీ శరణ్య, పెనుబర్తి గ్రామానికి చెందిన బులగాకుల మధుసూధన్ రెడ్డి,సుప్రియ, హైదరాబాదుకు చెందిన యన్.గోపాల్ రెడ్డి, సుభాషిణి,యన్.శెఖర్ రెడ్డి, రమణమ్మలు వ్యవహరించారు.

## శ్రీ సంతాన లక్ష్మీ దేవిగా వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి



రాపూరు,అక్టోబరు5ప్రబాతవార్తఅర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి శ్రీ సంతాన లక్ష్మీ దేవిగా భక్తులకుదర్శనం ఇచ్చింది. రాపూరులోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవికి నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలోబాగంగా మూడవ రోజైన శనివారం అమ్మవారికి శ్రీ సంతాన లక్ష్మీ దేవి అలంకారం నిర్వహించారు.ఉదయం అమ్మవారికి నిత్య కొలువు అనంతరం, సహస్ర నామార్చన,కుంకుమార్చన,మహా నివేధన సమర్పణ చేశారు.సాయత్రం అమ్మవారిని పలు రకాలైన పుష్పాలతో శోబాయమానంగా తీర్చిదిద్ది అమ్మవారికి శ్రీ సంతాన లక్ష్మీ దేవి అలంకారం నిర్వహించారు. వాసవీ మహిళా మండలి వారిచే లలితా సహస్ర నామ పారాయణం,భజనలు నిర్వహించారు.పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు.

## మత్తు పదార్థాలపై అవగాహన కల్పించిన సీఐ వెంకటేశ్వరరావు



**కందుకూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త** యువత మత్తు పదార్థాలకు బానిసలై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, తమ పిల్లలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించే బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉంటుందని కందుకూరు సీఐ కే.వెంకటేశ్వరావు అన్నారు. పట్టణంలోని పామూరు బస్టాండ్ సెంటర్‌లో శనివారం సాయంత్రం మత్తు పదార్థాలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఇంట్లో మన పిల్లలు తప్పు చేశారంటే పూర్తి బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందని, వారిని సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తల్లిదండ్రులపై ఉంటుందని ఆయన అన్నారు. పిల్లలను గారాభం చేసే క్రమంలో వారి భవిష్యత్తును నాశనం చేయవద్దని కోరారు. సైబర్ నేరాలు అరికట్టేందుకు ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతుందని ప్రజలు ప్రభుత్వానికి, పోలీసులకు సహకరించి సైబర్ నేరాలను అరికడతామని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ వాహనాలను నడిపేటప్పుడు హెల్మెట్లు ధరించాలని ఎవరు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదంలో అనుకోని సంఘటన జరిగితే అది ఆ ఒక్కరితో పోదని దాని ప్రభావం వారి కుటుంబం మొత్తం మీద పడుతుందని దానిని గమణించి ప్రతి ఒక్కరూ పోలీసు వారు సూచించిన జాగ్రత్తలు వహించానలి ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎడ్వర్డ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సీపీఎం ఉలవపాడు కార్మిక శాఖాకార్యదర్శిగా ఎస్‌డీ గౌస్ భాషా ఎన్నిక





**ఉలవపాడు, అక్టోబర్5, ప్రభాతవార్త** సీపీఎం ఉలవపాడు కార్మిక శాఖా కార్యదర్శిగా ఎస్‌డీ గౌస్ భాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జీవీబీ కుమార్ తెలిపారు. శనివారం నాడు సాయంత్రం సీపీఎం కార్మిక శాఖా మహాసభ ఇందిరావతి అధ్యక్షతన జరిగింది. మహాసభకు పరిశీలకులుగా మండల పార్టీ కార్యదర్శి జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందుకోసం ఈనెల 15 తర్వాత ప్రచారోద్యమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఉలవపాడులో అర్హత అంగన్‌వాడీ ఆటో పంచాయతీ కార్మికులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి శ్రామిక నగర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, వీటిని అదుపు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. కార్మికులు ప్రజలపై పడుతున్న భారాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. ఈ శాఖా మహాసభలో సీపీఎం నాయకులు ఎస్‌డి జహీర్, ఎస్‌కే సుల్తాన్, కొమరగిరి శేషమ్మతో పాటు ఆటో అంగన్‌వాడీ కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో అంకాళ పరమేశ్వరీ



వేపినాపి(రాపూరు),అక్టోబరు5ప్రభాతవార్త భక్తుల కోంగు బంగారంగా వీరాజిల్లుతున్న వేపినాపి గ్రామ దేవత శ్రీ పోతుకోండ అంకాళమ్మ తల్లికి నిర్వహిస్తున్న 14 వ శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా శనివారం అమ్మవారికి శ్రీ గాయత్రీ దేవి అలంకారంనిర్వహించారు. ఉదయం అమ్మవారి ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు,పూలాంగి సేవ నిర్వహించారు.పలు రకాలైన పుష్పాలతో అమ్మవారిని సుందరంగా అలంకరించి అమ్మవారికి శ్రీ గాయత్రీ దేవి అలంకారం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని గాయత్రీ దేవిగా వున్న అమ్మవారిని దర్శించుకోనిపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలైన పాపకన్ను వేణుగోపాల్ రెడ్డి,పర్యవేక్షకులు వరదబండి వెంకట సుబ్బారెడ్డి, రావు శ్రీనివాసరావు,ఆలయ అర్చక స్వామి బి.రాజమోహన్ స్వామి,పెద్ద ఎత్తున భక్తులు తదితరులున్నారు.

## కోనలో స్వర్ణ గరుడవాహనంపై శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి





పెంచలకోన(రాపూరు),అక్టోబరు5ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి శనివారం స్వామి వారిజన్మనక్షత్రమైన స్వాతీ నక్షత్రం సందర్భంగా కోనలో స్వర్ణ గరుడోత్సవం నిర్వహించారు. ఇందులో బాగంగాతెల్లవారుజామున స్వామి వారి మూలమూర్తికి అభిషేకం, చందనాలంకరాము,ప్రత్యేక పుష్పాలంకరణ, ప్రత్యేకఅభిషేకం నిర్వహించారు. ఉదయం స్వామి వారి యాగశాలలో నృసింహ హోమం నిర్వహించారు. అనంతరంస్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారినిపలు రకాలైన పుష్పాలతో శోభాయమానంగా ఆలంకరించి స్వామి వారికి అత్యంత ప్రీతిప్రాతమైన స్వర్ణ గరుడ వాహనంపై వుంచి కోనలోని మాఢవీధులలో వైభవంగా స్వర్ణ గరుడోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలోపాల్గోని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమీషనర్ పోరెడ్డిశ్రీనివాసుల రెడ్డి, ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి,శశి స్వామి, మధు స్వామి, నాగరాజు స్వామి,వినోద్ స్వామి, వర్ధన్ స్వామి,ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీనారాయణ, తదితరులున్నారు.